
18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు 13















## సైబర్ సేఫ్టీలో తెలంగాణ నంబర్ వన్

### సీఎం రేవంత్ రెడ్డి







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దేశంలోనే సైబర్ సేఫ్టీలో తెలంగాణను నంబర్ వన్గా నిలపడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీలో నిర్వహించిన 'షీల్డ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు నిర్వహించిన షీల్డ్-2025 కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ను అభినందిస్తున్నట్లు మిగతా 2లో

## చట్టబద్ధంగా ప్రాక్టీస్‌చేసి రోగులకు
## ఉత్తమ సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో వైద్య సేవలు అందించే అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు,క్లినిక్‌లు,ల్యాబ్‌లు చట్టబద్ధంగా అర్హత కలిగిన డాక్టర్లు,రిజిస్ట్రేషన్ చేసుకుని చట్టపరమైన నిబంధనలు పాటించాలని హైదరాబాద్ మిగతా 2లో



# చట్టబద్ధంగా ప్రాక్టీస్‌చేసి రోగులకు ఉత్తమ సేవలు అందించాలి

**మొదటి పేజి తరువాయి** :జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ప్రైవేట్ ఆసుపత్రులు,అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు,డయాగ్నస్టిక్ సెంటర్లు,ఫిజియోథెరపి,ఎక్స్ రే,స్పీచ్ థెరపి,ఆయూష్ క్లినిక్ మెడికల్ డైరెక్టర్లు ,యాజమానులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధిగా అర్హత కలిగిన డాక్టర్లు మాత్రమే వైద్యం నిర్వహించాలని,అర్హతకు మించి వైద్యం చేయరాదని,రోగులకు సరియైన వసతులు సదుపాయాలు కల్పించాలని,అర్హత కలిగిన సిబ్బంది మాత్రమే సేవలు పరిచర్యలు చేయాలన్నారు. రోగులనుంచి అధిక ఫీజులు వసూలు చేయరాదని,ప్రతి సంవత్సరం తమ సర్వీసు రేట్లు సమర్పించాలని,వాటి ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని,ప్రతి ఒక్కరూ క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్,పి.సి. పిఎన్డీటి ఆక్ట్,ఎంటి పి ఆక్ట్ సరోగసి చట్టమంపై అవగాహన కలిగి,చట్టం పరిధిలోని నిబంధనలు పాటిస్తూ ఆసుపత్రులను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ విభాగాల్లో ప్రైవేట్ ఆసుపత్రులు భాగస్వామ్యం వహించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని,ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు ఆటిజం,వెల్‌నెస్ సెంటర్లు,జరుపు తగ్గిస్తామని, స్పిచ్ థెరపి పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,వీరందరూకూడా రిజిస్టర్ చేసుకోవాలని,పరిధిదాటి వైద్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో రిజిస్టర్ కావాలని,ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరములు అన్నియు విధిగా నమోదు చేయాలని,విఫలమైనచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులన్నియు,మానవ సేవయే మాధవ సేవ అనే దృక్పథంతో మంచి వైద్యం అందించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్,పి.సి. అండ్ పి.ఎన్.డి.టి. యాక్ట్, ఎం.పి.పి. యాక్ట్,సరగోసి యాక్ట్, ఆయుష్మాన్ భారత్,ఐ.హెచ్.ఐ.పి. యాక్ట్ వివరాల పుస్తకాన్ని ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు డా. బి. రవీంద్ర నాయక్ క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెంట్‌యాక్ట్ ఉద్దేశ్యం,చట్టంలోని నిబంధనలను వివరించారు.జిల్లా పొల్యూషన్ కంట్రోల్ అధికారి, జిల్లా అగ్ని మాపక అధికారి,ప్రైవేట్ ఆసుపత్రులు పాటించవల్సిన నిబంధనల గురించి వివరించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా ప్రోగ్రాం అధికారి డా. ఆశ్రీతరెడ్డి,సదుపాయకర్తలు కల్పనా తోరన్,ప్రొ. రవికిరణ్ శర్మలు అవగాహన కల్పించారు. జిల్లా రిజిస్ట్రేషన్ ఆథారిటీ కన్వీనర్,సెక్రెటరి జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వెంకటి ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి,జ్యోతి ప్రజ్వలన గావించారు. హైదరాబాద్ జిల్లాలో సర్వే నిర్వహించి,అనుమతి లేకుండా,అర్హత లేకండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.వెంకటి,ఐ.ఎం.ఏ. అధ్యక్ష,క్యాదర్శులు జగన్‌మోహన్‌రెడ్డి,డా. మినహాజ నస్రబాది,తానా అధ్యక్షులు,కార్యదర్శులు డా. సురేష్ గౌడ్,డా. నౌ నిహల్ సింగ్,డా. మంజులరావు,నిరంజన్‌రెడ్డి,డా. సాయికాంత్, డా. తుకారాం రాథోడ్,డా. రవీందర్ నాయక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ నంబర్ వన్

## సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజ

## సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ 2025 కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ రెడ్డి.




**మొదటి పేజి తరువాయి** :సీఎం రేవంత్ చెప్పారు.దేశంలో సైబర్ నేరగాళ్లు గత సంవత్సరం రూ.22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా, ఇది మన ఆర్థిక వ్యవస్థ, పౌరులకు ముప్పు.. అని సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ఫేక్ న్యూస్ కూడా మరో ప్రధానమైన ముప్పు అని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుం దని చెప్పారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారు. ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి.. మన సొమ్ము దొంగిలిస్తున్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలి అని అన్నారు. నేరం జరిగిన తర్వాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణను సెక్యూరిటీ బిజినెస్ హబ్గా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1930నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నట్లు చెప్పారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటుమన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్కు అభినందనలు తెలిపారు.సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని, గత సంవత్సరం సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారని, ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి మన సొమ్ము దొంగిలిస్తున్నారని అన్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారిందని, నేరాల శైలి మారుతోందని, వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని వివరించారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు



మనమంతా కలిసి పని చేద్దాం అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్గా తీర్చి దిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అంతకుముందు మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ,సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అన్నారు. ర్యాన్సమ్వేర్, డీప్ఫేక్, మాల్వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికత 2 వైపులా పదును ఉన్న కత్తిలాంటిదని, సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయని వెల్లడించారు. ఇటీవల ఎయిమ్స్లో సైబర్ దాడి జరిగిందని, అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయని గుర్తు చేశారు. సైబర్ నేరాల వల్ల ఏటా రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోందని అన్నారు.

# కస్తూరి అలివేణి కథలు 'ప్రతిబింబాలు' ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃవంశీ ఆర్ట్ థియేటర్స్ ,లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో పుస్తకావిష్కరణ సభ జరిగింది. కస్తూరి అలివేణి రచించిన కథల సంపుటి 'ప్రతిబింబాలు'పుస్తకావిష్కరణ జరిగింది.శిరోమణి డా.వంశీరామరాజు, డా.తెన్నేటి సుధాదేవి లకు ఈ పుస్తకాన్ని రచయిత్రి అంకితమిచ్చారు.'అంకిత మహోత్సవం' జరిగింది. లేఖిని అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి, శైలజామిత్ర, డా.వోలేటి పార్వతీశం, బైసాదేవదాసు, రచయిత్రి, కవయిత్రి, అనువాదకురాలు శైలజామిత్ర అతిథులుగా పాల్గొన్నారు. రచయిత్రి క స్తూరి అలివేణి రాసిన కథల ప్రత్యేకతను,రచయిత్రి సాహితీవైభవాన్ని వక్తలు వివరించారు. సాయిఅర్చన జ్యోస్యుల (కెనడా)చే స్వాగత నృత్యం ప్రదర్శించారు.శైలజ సుంకరవల్లి వంశీ మేనేజింగ్ ట్రస్టీ సభను సమన్వయం చేసారు. 'ఝుమ్మంది నాదం'పాటకు పట్టాభిషేకం –శీర్షికన కే.విశ్వనాథ్ చిత్రాలలోని పాటలను గాయనీ గాయకులు ఆలపించారు. ఈ పాటల విభావరి జరిగింది. వైఎస్ రామకృష్ణ,తుషార నిలయ,సాయిమేఘన,లలిత నేమాన తదితర గాయనీ గాయకులు పాటలను ఆలపించారు.శిరోమణి సుధామయి వ్యాఖ్యానం అందించారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## కొండాపూర్ ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో యుజిడి పనులకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పీఏసీ చైర్మన్ , శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు.మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో రూ.75 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్, జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యత పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి, మేనేజర్ సందీప్, నాయకులు ఉట్ల కృష్ణ, తిరుపతి రెడ్డి, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, రమేష్ పటేల్, రజినీకాంత్, తిరుపతి యాదవ్, కరీం, అక్షయ్, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.



కాప్రా మేజర్ న్యూస్..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డ, నీలం రెడ్డి కుటుంబ సభ్యులని పరామర్శించిన మాజీ ఎంపీ భవన్ ఇంఛార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ రావు.ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



కాప్రా మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సాయిబాబా నగర్ లో రూ.36లక్షల వ్యయం తో సి.సి.రోడ్ల నిర్మాణము పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ కాప్రా డివిజన్ అభివృద్ధికై నిరంతరం కృషిచేస్తున్నానని, సాయిబాబా నగర్ లో సి.సి.రోడ్ల నిర్మాణపనులతో ప్రజల రోడ్ల అవస్థ తీరనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో –కాప్రా డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ , అసిస్టెంట్ ఇంజనీర్ , జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ సాయిబాబానగర్ వాసులు ప్రదీప్ , చోటు భాయ్ , షకీల్, కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి , సంతోష్ చారి , జి సత్యనారాయణ , టి శ్రీహరి , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి డిపాజిట్లు సేకరించి పరారైన టైలర్స్

▶▶ మోసపోయి పోలీసులను ఆశ్రయించిన బాధితులు

▶▶ తమకు న్యాయం చేయాలంటూ వేడుకోలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅధిక వడ్డీ ఆశ చూపి కాలనీల వాసుల నుంచి డిపాజిట్ల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు డిపాజిట్లు చేయించుకొని మోసం చేసిన వారి నుంచి తమకున్యాయం చేయాలని కాలనీల వాసులు కోరారు. త్రిశక్తి ఎంటర్ ప్రైజెస్ సంస్థలో డిపాజిట్‌లు చేస్తే అధిక మొత్తంలో డబ్బులు వస్తాయంటు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుబద్రానగర్ కాలనీలో నివాసం ఉంటున్న కొత్తకోట సరళ కాలనీలలో ఇంటింటికి తిరిగి మహిళలను నమ్మించి అధిక మొత్తంలో డబ్బులు సేకరించి పెట్టుబడుల రూపంలో డిపాజిట్ చేయించుకొని మోసం చేశారని బాధితులు ఆరోపించారు. మంగళవారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు సీతారామిరెడ్డి, భాస్కర్, పి. గురునాద్, పురుషోత్తమ్, శివ, నరేష్, దయాకర్‌లు మాట్లాడుతూ కాలనీలలో ఉండే మహిళలను అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి వారి నుంచి డిపాజిట్లు సేకరించి ఆరు నెలల వరకు వడ్డీలు చెల్లించి నమ్మబలికి ఆ తరువాత అధిక మొత్తంలో డిపాజిట్లు సేకరించారని తెలిపారు. సెకరించిన డిపాజిట్లకు రశీదులు కూడా ఇవ్వకుండా నిందితులు జాగ్రత్త పడ్డారని, కొంత మంది డిమాండ్ చేసిన వారికి రశీదులు వ్రాసి ఇచ్చారన్నారు. మహిళల నుంచి సేకరించిన డిపాజిట్ల డబ్బుతో కమలానగర్, స్నేహమయినగర్, సాహెబ్‌నగర్,వనస్థలిపురం ప్రాంతాల్లో సరళ పేరుమీద ప్లాట్లు కొనుగోలు చేశారని వారు ఆరోపించారు. వీటితో పాటు త్రిశక్తి ఎంటర్ ప్రైజెస్ ఫార్మ్‌ల్యాండ్స్ సరళ మైసమ్మ టెంపుల్ వద్ద5 ఎకరాలు భూమిని కూడా కొనుగోలు చేశారని వారు తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసి సులభంగా డబ్బు సంపాదించిన నిందితులపై చట్టపరంగా చర్యలుతీసుకొని తమకు న్యాయంచేయాలని బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఒక పల్లెటూరు నుండి నిరుపేదగా టైలర్ వృత్తి చేసుకుంటూ ఎల్‌పిటి మార్కెట్‌లో సరళ, నరేందర్‌లు సామాన్యమైన జీవితాన్నిసాగించి అద్ద ఇళ్లలో ఉంటు వారు వేసుకున్న పథకం ప్రకారం ప్రజల వద్ద పెద్ద మొత్తంలో డిపాజిట్లు పేరుతో డబ్బులు సెకరించి స్థిరాస్తులు కొనుగోలు చేసి డిపాజిటర్లు ఎవరూ ఇంటి దగ్గరకు రాకుండా డబ్బులు అడగకుండా సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని పకడ్బందీగా స్థలాలు మారుస్తు తప్పించుకు తిరుగుతున్న వారి నుంచి తమకు న్యాయంచేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై వనస్థలిపురం పోలీసులను ఆశ్రయించగా 2024 నవంబర్ 15-20 మధ్యన నిందితులు సరళ, నరేందర్, నరేష్‌లను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించి కేసు నమోదు చేశారని, ఆ తరువాత మధ్యవర్తి ద్వారా కొంత మందికి (అనుకూలంగా ఉన్న వారికి ) డబ్బుచెల్లించే ఏర్పాటు చేసి వారిని వదిలి పెట్టారని బాధితులు ఆరోపించారు. ఈ తరు వాత నిందితులైన నరేందర్, సరళ, నరేష్‌లలను తిరిగి పట్టుకోలేకపోయారని, వారు దొరకట్లేదని పోలీసులు చెప్పడం పట్ల తమకు సందేహం ఉందని వారు ఆరోపించారరు. ఈ అవకాశంతో నిందితులు అరెస్టు కాకుండా బెయిల మంజూరు చేయించుకొని ఆనందంగా జీవితం గడుపుతున్నారని, మోసపోయిన డిపాజిటర్లు మాత్రం మానసిక వేదనతో కాలం గడపాల్సిన పరిస్థితి ఉందని పోలీసు అధికారులు ఈ కేసు విషయంలో తగు చర్యలు తీసుకొని డిపాజిట్ల తో వారు కొనుగోలు చేసిన స్థిరాస్తులను జప్తు చేసి వాటిని కోర్టులో డిపాజిట్ చేసి అట్టి డబ్బులను డిపాజిట్లు చేసిన డిపాజిటర్లకు పంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

**కేసు రిజిస్ట్రేషన్ చేసి విచారిస్తున్నాం - చార్జ్ షీట్ వేసి బాధితులకు న్యాయం చేస్తాం : సి.ఐ శ్రీనివాస్‌రావు**

ఈ విషయంలో బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుల పై కే సు రిజిస్ట్రేషన్ చేసి విచారణ జరుపుతున్నాం, చార్జ్ షీట్ వేసి బాధితులకు న్యాయం చేస్తామని వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు వివరణ ఇచ్చారు.

# స్నేహ చికెన్ పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోండి

▶▶ ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో రాచాల ఫిర్యాదు

▶▶ నీరు, జీవనోపాధి మరియు ఆస్తి హక్కు ఉల్లంఘనలకు పాల్పడుతున్న కంపెనీ

▶▶ బాధిత రైతులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

▶▶ ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు సైతం ఉల్లంఘన

▶▶ తక్షణమే జోక్యం చేసుకుని విచారణ జరపాలి

▶▶ బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రాథమిక హక్కులు, పర్యావరణ చట్టాలు మరియు ప్రజారోగ్య భద్రత విషయంలో తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతున్న స్నేహా చికెన్ పరిశ్రమ అరాచకాలపై తక్షణం జోక్యం చేసుకుని మానవ హక్కులను కాపాడాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీ మానవ్ అధికార్ భవన్లో జాతీయ మానవ హక్కుల కమిషన్ కు స్నేహా చికెన్ పరిశ్రమ అరాచకాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా, అడ్డాకులలో ఉన్న స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుందని, అనధికారిక నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి ఆక్రమణ మరియు పర్యావరణ కాలుష్యంతో సహా ఈ పరిశ్రమ యొక్క చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు స్థానిక రైతులు, నివాసితులు మరియు అట్టడుగు వర్గాలకు తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టాయన్నారు.బాధిత వ్యక్తులు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, స్థానిక అధికారులు ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోలేదని,



దీంతో పరిశ్రమ చట్టవిరుద్ధమైన మరియు అమానవీయ పద్ధతులను ఎదేచ్ఛగా కొనసాగిస్తుందని, తద్వారా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించడం, జీవనోపాధి, స్వచ్ఛమైన నీరు మరియు కాలుష్య రహిత వాతావరణం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లాఘించిందని కమిషన్ కు వివరించారు.కాబట్టి, జాతీయ మానవ హక్కుల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని, విచారణ జరిపి, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడానికి తగిన చర్య తీసుకోవాలని కోరారు.

# జగద్గిరిగుట్ట బస్ డిపో ఏర్పాటు చేయండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట నందు నూతన బస్ డిపో ఏర్పాటు కావాల్సిన స్థలం, నిధులు కేటాయించే విధంగా చూడాలని ఐపీఎస్ అధికారి సజ్జనార్ ను ఆకుల సతీష్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2017 ఎంపీ ఎన్నికల సందర్భంగా కేటీఆర్, ఎమ్మెల్యే వివేక బస్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారనీ, తక్షణమే బస్ డిపో ఏర్పాటు కావలసిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జగద్గిరిగుట్ట బస్టాండ్ నుండి తెలంగాణ వివిధ జిల్లాలకు రోజుకి 80 బస్సులు వచ్చి వెళ్తుంటాయని, అంతేకాకుండా రాత్రపూట దాదావు 40 బస్సులు పార్కింగ్ చేసుకోవడానికి బస్టాండ్లో స్థలం లేకపోవడం వల్ల పక్కనే ఉన్న కొండపై ఎలాంటి మౌలిక వసతులు లేకుండా డ్రైవర్లు, కండక్టర్లు బస్సులు పార్కింగ్ చేసుకొని నానా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. హెచ్ఎంటి నందు సర్వేనెంబర్ 50లో 10 ప్రభుత్వ ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సజ్జనార్ ప్రభుత్వ స్థలం కేటాయింవు కోసం కలెక్టర్ లెటర్ రాస్తామని, స్థలం కేటాయించిన వెంటనే బస్ డిపో నిర్మాణానికి త కృాఎషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సాయంత్రం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, మౌలాలి డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు మోనార్ భాగ్యానంద్ రావు తదితరులు కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని సత్య నగర్ కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాలనీవాసులకు ఎలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా పైప్ లైన్ నిర్మాణం చేయాలని, నాలుగు సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా హయత్ నగర్ డివిజన్ అభివృాఎద్ధి చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ మరింత అభివృాఎద్ధి పరిచేలా కృాఎషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు

గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)వట్టినాగులపల్లిలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ మేరకు సమస్యను వివరిస్తూ ఆయన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలసి ఇబ్రహీం బాగ్ డిఈ, ఏడీఈలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైలారం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి స్థానికంగా విద్యుత్ మీటర్లు మంజూరు చేయడం లేదని అన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు చొరవ చూపి విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారని వివరించారు. ఈ మేరకు స్పందించిన అధికారులు సాధ్యమైనంత త్వరగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

IN THE COURT OF THE HON'BLE XIJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERBAD
O.S No. 110 OF 2024
BETWEEN :
1. DALMOVA MADHAVI W/o. Late DALMOVA ASHOK KUMAR, aged about 54 years, Occ: Housewife,
2. DALMOVA ANUSHA D/o. Late DALMOVA ASHOK KUMAR, Aged 33 Years, 3. DALMOVA MEENU AKASH S/o. Late DALMOVA ASHOK KUMAR, Aged 30 Years, 4. DALMOVA VINAY KUMAR S/o. Late DALMOVA ASHOK KUMAR, Aged 27 Years, All R/o. H.No. 7-2-513 to 518, Ashok Nagar, Secunderabad-500003, Telangana State.
.... Plaintiffs
AND
1. The Tahsildar Secunderabad Mandal Secunderabad, Hyderabad (D)
2. All concerned ...Defendants
Whereas above named Plaintiffs have filed above suit for Declaration of Legal Heirs of Late Sri. DALMOVA ASHOK KUMAR expired on 18-09-2024, at Krishna Institute of Medical Sciences, Secunderabad.
Hence, the General Public is hereby informed that any person/s, institution/s etc, having any claims, demands, objections, or whatsoever in respect of claim of Declaration of the Plaintiffs as only Legal Heirs of Late DALMOVA ASHOK KUMAR. Shall appear in person or through advocate on 05-03-2025, at 10:30 AM before the Hon'ble XI Junior Civil Judge at Secunderabad and submit your claims, objections & demands or whatsoever or else the matter will be decided exparte.
// By the Order of the Court //
Ramesh , Advocate
# 1-31-348, Indira Nagar,
Trimulgherry, Secunderabad
Ph.No. 9391379566

# ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడతా : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు వారి అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పనకు కృాఎషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు కలిసి వారి సమస్యలను వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారు. దుండిగల్ గ్రామ ప్రజలు, రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృాఎష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్, మాజీ ఎంపీటీసీ బండారి మహేష్, మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున, చెల్మల్ లక్ష్మణ్, పిట్లా సత్యనారాయణ, నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్, దొంతి మహేశ్ ముదిరాజ్, తలారి రాజకుమార్ ముదిరాజ్, కావాలి శశి కుమార్, పండగ శ్రీశైలం ముదిరాజ్, చినంగి మల్లేష్, ఉప్పరి కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయ బాలలకు భోజనం, బుక్స్ వితరణ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాత్ర రాణి గంజ్ లోని ఫోరం ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్స్ 50 మందికి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ..అమెరికాలో స్థిరపడ్డ సిపిఎస్ ప్రకాష్ దంపతుల బాబు చిరంజీవి కుమార్ దాస్ పుట్టిన రోజు సందర్భంగా నిరాశ్రయు లైన 50 మంది పిల్లలకి భోజన వసతి కల్పిం చామన్నారు. అలాగే అమెరికాకు చెందిన జయశేఖర్ సహాకారంతో పిల్లలకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. భగవద్గీత చదివిన పిల్లలకు దైవభక్తి మరింత పెరుగుతుందన్నారు. వారు ఎల్లవేళలా మానసిక ఉల్లాసంతో ఉంటారని, వ్యక్తిగత వికాసం, సామాజిక వికాసం పెరగడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండి భగవద్గీత అధ్యయనం అలవాటు చేయడం ద్వారా వారిలో దైవారాధన, సేవా తత్పరత అలవడుతుందన్నారు. వారిలో మానసిక పరిపక్వత ఏర్పడుతుందని చెప్పారు. అంతే కాకుండా క్యారమ్స్, చెస్, లూడో, బ్రెయిన్ గేమ్స్, మొదలైన ఇండోర్ గేమ్స్, రామాయణం కథలు, కలర్ బుక్స్ తదితరమైనవి ఆశ్రమం ఇన్చార్జ్ బిక్షపతి చేతులు మీదుగా



పిల్లలకు అందించారు. పిల్లల భోజనాలకి, బుక్స్ పంపిణికి రూ 15 వేలు ఆర్థిక సహకారం సహకరించిన దాత లు సిపిఎస్ ప్రకాష్, జయశేఖర్ లకు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు కృా ఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో జి.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృాఎషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభకార్యాలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు - కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వాటిని కూల్చివేనున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కర్మన్ ఘాట్ ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మించిన ఆరెంజ్ అపార్ట్మెంట్ల ముందు చెట్లు పెట్టేందుకు కడుతున్న కట్టడాలను జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బందిచే మంగళవారం నాడు కుల్చివేశారు. ఈ సందర్భంగా దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చంపాపేట్ నుండి కర్మన్ ఘాట్ సాగర్ రింగ్ రోడ్డు వరకు ట్రాఫిక్ చాలా పెరిగిందని ,అందుకు అనుగుణంగా నిర్మాణదారులకు అనుమతులు ఇస్తున్నారన్నారు. అనుమతులను కాలరాశి రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు . ప్రజా అవసరాలను గుర్తించి కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# థాంక్యూ ... ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్న



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ గంగవ్రుత్ర , ఎమ్మెల్యే దానం నాగేందర్ దృాఎష్టికి స్ట్రీట్ నెంబర్ 5 లో ఉన్న మంచినీటి సమస్యను తీసుకెళ్లారు. దీంతో ఈ సమస్యను కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సమక్షంలో అధికారులతో మాట్లాడి మంగళవారం పరిష్కరించారు. కార్పొరేటర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ నేతలు, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి స్ట్రీట్ నెంబర్ 5 లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న బస్తీ వాసుల ఇండ్లకు వెళ్లి నీటి సమస్యను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. తక్కువ ప్రెజర్ కారణంగా వాటర్ సరిపడా రావటం లేదని బస్తీ వాసులు కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ జలమండలి, సీవరేజ్ అధికారులను సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అధికారులు తక్కువ ప్రెషర్ గల కారణాలను గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. తమ సమస్యను ఎమ్మెల్యే దృా ఎష్టికి తీసుకెళ్లిన యూత్ కాంగ్రెస్ నేతలకు, కార్పొరేటర్ కు బస్తీ వాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు యాదగిరి, బాలకిషన్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సావనీర్ ఆవిష్కరణ



పద్మావతి ఇనిస్టిట్యూట్ ఫర్ ది డిసెబుల్డ్ దివ్యాంగుల సంస్థ 25యేళ్ళుగా సేవలను అందిస్తుంది. సిల్వర్ జూబ్లీ స్పెషల్ సావనీర్ను సంస్థ ఈ సందర్భంగా ప్రచురించింది. ఈ సావనీర్ను పర్యాటక సాంస్కృతిక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు రవీంద్రభారతిలో గల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ పి.పద్మావతి (పద్మప్రియ)సంస్థ లక్ష్యాలను,చేసిన సేవలను మంత్రికి వివరించారు.మంత్రి సావనీర్ను ఆవిష్కరించి పద్మావతి చేస్తున్న కృషిని అభినందించారు. సంస్థ మరింతగా అభివృద్ధి చెందాలని దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నిండాలని మంత్రి జూపల్లి అభినందనలు తెలిపారు-**ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ముషీరాబాద్ నియోజకవర్గం తాహసిల్దార్ కార్యాలయంలో 26 మందికి కళ్యాణలక్ష్మి,5మందికి షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మార్వో సంధ్యారాణి, రఘువిష్ణు,బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు శ ంకర్ ముదిరాజ్, కవాడిగూడ డివిజన్ కార్యదర్శి సాయికృష్ణ, బీఆర్ఎస్నేత ముచ్చకుర్తి ప్రభాకర్, రాజశేఖర్గౌడ్,, ప్రేమ్, కళ్యాణ్నాయక్, దేవేందర్ నాయక్, సుధాకర్, నితిన్ కవాడిగూడ కార్పొరేటర్ (బీజేపీ) రచనశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి పనులు

## కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ స్పష్టం చేశారు. హస్తినాపురం డివిజన్ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రతి కాలనీ ని అభివృద్ధి పరిచే విధంగా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. శ్రీ రమణ కాలనీ ఫేస్ వన్ రోడ్ నెంబర్ 3లో గత కొంతకాలంగా డ్రైనేజ్ సమస్య తో సతమతమవుతున్న కాలనీవాసులకు ఉపశమనం కలిగిస్తూ సోమవారం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ సుమారు పది లక్షల 50 వేల హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ నిధులతో ప్రారంభించే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొందరలోనే శ్రీ రమణ కాలనీ ఫేస్ 1 లో ఓపెన్ జిమ్ మంజూరు చేయిస్తానని తెలిపారు. కాలనీ లో ఎక్కడైతే సీసీ రోడ్ అవసరం ఉందో వాటికి నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఓబీసీ మోర్చా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ లు దుర్గాప్రసాద్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీసీ రోడ్లు నిర్మించాలని కార్పొరేటర్‌కు ఇందిరానగర్ వాసుల వినతి



నాచారం, మేజర్‌న్యూస్ :సీసీ రోడ్లు నిర్మించాలని కార్పొరేటర్‌కు ఇందిరానగర్ వాసుల వినతి. నాచారం డివిజన్ ఇందిరానగర్‌లోని రోడ్డు నెంబర్ 9 మరియు 10లలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు ఇందిరానగర్ కాలనీలోని అన్ని వీధులలో భూగర్భడ్రైనేజీ మరియు సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మూడు వీధులలో మాత్రమే భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడంతో సీసీ రోడ్లు వేయలేకపోయామని కార్పొరేటర్ తెలిపారు. డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి కావడంతో త్వరలోనే సీసీ రోడ్లను వేయిస్తామని కార్పొరేటర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కాలనీ వాసులు స్టీపెన్, జయరాజ్, అన్వర్ పాష , జుబేద్ బేగం, సయ్యద్ ముస్తాఫా, మహ్మద్ యాసీన్, ప్రభాకర్, వాసీం హైదర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 89 శివ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్ మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో 89వ అవతరణ శివజయంతి ఉత్సోవాలన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విచ్చేసి ఓంశాంతి జెండా ఎగురవేసి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మెడిటేషన్ తో ఆలోచనల్లో స్పష్టత ఏర్పడుతూ జీవశక్తిని పెంచి భావోద్వేగాలకు చలించకుండా మరింత ఆనందంగా ఉండేలా చేస్తుందని తెలిపారు. అలాగే బ్రహ్మకుమారీస్ సంస్థ వారు శివరాత్రి సందర్బంగా ప్రతియేటా ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తునందుకు వారికి అభినందనీయం అని తెలువుతు నావంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుంది కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కుటుంబసభ్యులు బీకే సరోజ దీదీజీ చీఫ్ హెడ్ ఎస్ ఆర్ నగర్, బీకే జ్యోతి సిస్టర్ వినాయక నగర్ ఇంచార్జి, బీకే మాధవీ బాలానగర్ బ్రాంచ్ ఇంచార్జి తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వసంతపురి కాలనీలలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్ పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించాల్సిందేనని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీలో 10 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృాఎద్ధికి తన శాయశక్తులా కృాఎషి చేస్తున్నానని తెలిపారు. వసంతపురి కాలనీలో అభివృాఎద్ధి పనులు అన్ని దశల వారీగా పూర్తి చేస్తున్నామని అన్నారు. కాలనీలో చేపడుతున్న అభివృాఎద్ధి కార్యక్రమాలను స్థానికులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలని ఆయన సూచించా రు. ఆయా అభివృాఎద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి అధికారులు, కాంట్రాక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తు శ్రీనివాసన్, వెంకటేష్, సంతోష్, కిషోర్, శోభారాణి, యాదమ్మ, సోమ య్య, రాము, శిరీష, యాదగిరి, శకుంతల, రోస్ మేరీ, రెడ్డి, భాగ్యమ్మ, ప్రేమలత, తది తరులు పాల్గొన్నారు

## బి.జె.పి.సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్‌రెడ్డిని సత్కరించిన దేవర వంశీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బి.జె.పి. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్‌రెడ్డి సోమవారం గుడిమల్కాపూర్ డివిజన్‌ను సందర్శించిన నేపథ్యంలో డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ప్రత్యేకంగా లంకాల దీపక్‌రెడ్డిని శాలువాకప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రడంలో డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చిలకలగూడాలో ఆగని అక్రమ నిర్మాణాలు, చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకల గూడాలో నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కొనసాగి స్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మానాలపై పేపర్‌లో కథనం వచ్చినా ఎక్కడ కూడా అక్రమ నిర్మాణాలను ఆపకపోగా నిర్మాణాలకు అడ్డంగా కవర్లు కప్పి మరి అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఫిర్యాదు చేసి 10 రోజుల ఐనా



ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటి అని స్థానికులు టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. మొన్న జరిగిన అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు అన్న అధికారులు వీటి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారో లేక చూసీ చూడనట్లు వదిలేస్తారా వేచి చూడాలి.

## అడగంటుతున్న భూ గర్భ జలాలను రక్షించుకోవాలి

### డా. వేముల వాడ రాజ్ కుమార్




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : దినదినం అడుగంటు తున్న భూగర్భ జలాలను రక్షించు కోవడం అందరి భాద్యత అని ప్రముఖ సామాజిక వేత్త, డా. వేములవాడ రాజకుమార్ పిలువు నిచ్చారు. నగరం లోని, ఇండస్ట్రియల్ పార్కులో (గ్రా) వాటర్ డెవలప్మెంట్ సొసైటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, జరిగిన కార్యక్రమంలో ఆయన అతిథిగా హాజరై మాటడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు నీరు అందని పరిస్థితులు కనిపిస్తున్నాయని,వృాఎక్ష సంపదను క్రూరంగా నరికివేయడం ద్వారా వర్షాలు లేక, భూ గర్భ జలాలు అడగంటిపోతున్నాయని, రాబోవు రోజుల్లో నీటి కోసం దేశాల మధ్య యుద్దాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని రాజ్ కుమార్ హెచ్చరించారు. సంస్థ చైర్మన్ మీనా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. (గ్రా)వాటర్ డెవలప్మెంట్ సంస్థ ప్రజల కోసం చెస్తున్న సేవలు అభినంధనీయమని డాక్టర్ కొనియాడారు. వారు చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వారు సూచించారు, ట్రస్ట్ లో ట్రస్ట్ సబ్యుల పాత్ర అభినందనీయం మని కొనియాడారు. నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని వారు చేస్తున్న సేవలా ప్రతి నిత్యం పాలు పంచుకుంటానని ఆయన స్పష్టం చేసారు. కార్యక్రమం లో ట్రస్ట్ చేర్మెన్ మీనా, ట్రస్ట్ సభ్యులు, అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.



కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు శ్రీ రాజేష్ కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ నాయకులు అల్వాల రమేష్, రౌడీ మల్లేశ్, గుండ్లకొండ బాలు, మైలపాక అంజి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చారిత్రాత్మక మైలురాయిని సాధించిన సుధా రెడ్డి

## సుధా రెడ్డి ఫౌండేషన్ ద్వారా భారీ మానవ పావుర నిర్మాణం శాంతి కోసం కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పింది




హైదరాబాద్: మేజర్ న్యూస్: సామూహిక ప్రయోజనం యొక్క అద్భుతమైన ప్రదర్శన ఈ రోజు హైదరాబాద్లో 2,111 మందికి పైగా వ్యక్తులు పావురం యొక్క ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రతిరూపమైన శాంతి చిహ్నాన్ని ఆర్కెస్ట్రేట్ చేయడానికి సమావేశమయ్యారు. సుధా రెడ్డి ఫౌండేషన్ యొక్క దార్శనికతకు నిదర్శనమైన ఈ అసాధారణ విజయం అధికారికంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు పొందింది. లార్డ్స ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఉదయం 7:00 నుండి 10:00 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, తెల్లని దుస్తులు ధరించి, ఉత్కంఠభరితమైన వైమానిక పట్టికలో కలిసిపోయారు. సుధా రెడ్డి ఫౌండేషన్చే నిర్వహించబడిన ఈ అపూర్వమైన పని, ఖచ్చితమైన లాజిస్టికల్ ప్లానింగ్, అతుకులు లేని సహకారాన్ని ప్రదర్శించడమే కాకుండా మన సమకాలీన ప్రపంచంలో ఐక్యతకు మరియు శాంతి కోసం ఒక తీవ్రమైన పిలువుగా కూడా పనిచేసింది. సామరస్యం, సద్భావనకు విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిన పావురం, కమ్యూనిటీల మధ్య శాంతి, పరస్పర అవగాహనను పెంపొందించే ఆవశ్యకతపై ప్రపంచ ప్రసంగాన్ని ఉత్ప్రేరకపరిచే ఈ ప్రయత్నానికి కేంద్రంగా వ్యూహాత్మకంగా ఎంపిక చేయబడింది. ఫౌండేషన్ వెనుక చోదక శక్తి అయిన పరోపకారి సుధా రెడ్డి ఈ చారిత్రక విజయం పట్ల ప్రగాఢమైన గర్వాన్ని వ్యక్తం చేశారు. అటువంటి లోతైన ప్రతిధ్వని ప్రయోజనం కోసం వేలాది మంది ఉమ్మడి కారణంతో ఏకం కావడం అపారమైన సంతృప్తికి మూలం అని ఆమె ధృవీకరించింది. ఈ రికార్డు కేవలం గణాంక ప్రాముఖ్యతను మించిపోయింది; ఇది శాంతి కోసం శాశ్వతమైన మానవ ఆకాంక్షకు ఆశాకిరణం, శక్తివంతమైన సాక్ష్యంగా నిలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన దృక్పథాన్ని స్పష్టమైన వాస్తవికతగా మార్చడంలో అచంచలమైన అంకితభావం మరియు సామూహిక స్ఫూర్తి కీలకపాత్ర పోషించిన ఉత్సాహభరితమైన పాల్గొనేవారి యొక్క అనివార్య సహకారాన్ని ఫౌండేషన్ కృతజ్ఞతతో గుర్తించింది. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన ప్రపంచవ్యాప్తంగా వ్యక్తులకు, సంస్థలకు ప్రేరణగా పనిచేస్తుంది, శాంతి సూత్రాలను స్వీకరించడానికి, వారి సంబంధిత కమ్యూనిటీలలో సంఘీభావ స్ఫూర్తిని పెంపొందించడానికి వారిని ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమం శాంతి మరియు సామరస్య సందేశాన్ని సుదూర ప్రాంతాలకు ప్రచారం చేస్తూ ఇలాంటి కార్యక్రమాల ప్రపంచ ఉద్యమానికి ఊతమిస్తుందని ఫౌండేషన్ భావిస్తోంది. సుధా రెడ్డి ఫౌండేషన్ అనేది సాంఘిక సంక్షేమం, విద్య, స్త్రీలు మరియు పిల్లల సాధికారత మరియు సమాజ అభివృద్ధిలో కార్యక్రమాల ద్వారా సానుకూల సామాజిక ప్రభావానికి అంకితమైన దాతృత్వ సంస్థ. ఫౌండేషన్ యూనిసెఫ్, గ్లోబల్ గిఫ్ట్ ఫౌండేషన్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్ వంటి సంస్థలతో చెప్పుకోదగ్గ భాగస్వామ్యంతో విభిన్న రంగాలలో పనిచేస్తుంది.

# కజారియా ఎటర్నిటీ- కెరోవిట్ ఎక్స్పీరియన్స్ సెంటర్ ప్రారంభం

## జూబ్లీహిల్స్ లో..ప్రీమియం టైల్స్ బాత్ వేర్ స్టోర్ ఏర్పాటు

హైదరాబాద్,మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి): దేశంలోనే అతిపెద్ద సిరామిక్, విట్రిఫైడ్ టైల్ తయారీదారుగా పేరున్న కజారియా మరో ముందడుగు వేసింది. హైదరాబాద్ లో అతిపెద్ద ఎటర్నిటీ- కెరోవిట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ కార్యక్రమానికి రిషీ కజారియా (జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ - కజారియా సిరామిక్స్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ కజారియా బాత్వేర్ (ప్రై.లిమిటెడ్) హాజరై ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కజారియా తయారు చేసే ప్రత్యేకమైన టైల్,బాత్, శానిటరీవేర్ కలెక్షన్ ను ప్రతీ కుటుంబానికీ అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్లో నెలకొల్పిన ఈ మెగా ఎక్స్పీరియన్స్ సెంటర్ ను..నానాటికీ విస్తరిస్తున్న వారి నెట్ వర్క్ కు మరో మైలురాయిగా అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా వరల్డ్ క్లాస్ డిస్ ప్లేస్ ను అందుబాటులోకి తేవాలనే కజారియా ఆలోచనకు ఇది మరింత బలాన్ని చేకూరుస్తుందని చెప్పారు.ఎటర్నిటీ, కెరోవిట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ స్పెషాలిటీస్ ను గమనిస్తే..15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేశారు. విస్తృతమైన కజారియా ఎటర్నిటీ టైల్స్, మన దేశంలోనే నంబర్ 1 జీవిటీ బ్రాండ్ ప్రీమియం కెరోవిట్ బాత్వేర్ ఉత్పత్తులు ఇక్కడ లభ్యమవుతాయి. ఈ సెంటర్ ను రెండు జోన్లుగా విభజించారు. అందులో ఒకటి కజారియా లేటెస్ట్ గ్లేజ్డ్ విట్రిఫైడ్ టైల్స్ కోసం కేటాయించారు. ఇంకొకటి కెరోవిట్ హై క్వాలిటీ బాత్ వేర్ సొల్యూషన్స్ కోసం అందుబాటులో ఉంచారు. దీంట్లో క్రోమ్ ఫినిష్డ్ కుళాయిలు, బేసిన్లు, బాత్రూం ఫిట్టింగ్ ల శ్రేణుల ప్రత్యేకమైన ఆరమ్ కలెక్షన్స్ కనిపిస్తాయి.



వీటితో పాటు అల్టిమా రేంజ్ లార్జ్ ఫార్మాట్ విట్రిఫైడ్ శ్లాబ్లు (12002400 ఎం.ఎం వరకు), యునిటెర్రా ప్రొడక్ట్ రేంజ్, అధునాతన శానిటరీవేర్ సొల్యూషన్స్ వంటివి అందుబాటులో ఉంటాయి.కస్టమర్లు కటింగ్ ఎడ్జ డిజైన్లు,టెక్నాలజీ లను ఒకే చోట పొందేందుకు ఇది వీలు కల్పిస్తుంది .కేవలం ప్రొడక్ట్ డిస్ ప్లే కోసమే కాకుండా రిసోర్స్ సెంటర్ గా కూడా పని చేస్తుంది. ఇండస్ట్రీనిపుణు లు ఇక్కడ కస్టమర్లకు కావాల్సిన గైడెన్స్ ఇస్తారు. వారి ఇళ్లకు సరైన ప్రొడక్ట్లు ఎంపిక చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తారు. వినియోగదారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ఉదారత నిర్ణయాలతో రాష్టంలో

# ఈవీ వాహన యుగం రాబోతుంది డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా ప్రభుత్వం హైదరాబాద్ లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చాం ఈవీ వాహనాలను ప్రజలు ప్రోత్సహించాలి – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. న్యూ బోయిన్ పల్లిలోని నెక్స షోరూంలో ఈ వితర మెయిల్ ఏస్ ఫస్ట్ ఎలక్ట్రిక్ కార్ ను జనరల్ మేనేజర్ సురేష్ బాబు, సీఈఓ హరేరామ సింగ్, సీనియర్ మేనేజర్ రమణ రెడ్డి , రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తో కలసి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించాను. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారుల్ని ఆకర్షిస్తుండడంతో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళ కొనుగోలు క్రమంగా పెరుగుతోందని ఆన్నారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోదంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈవీ కొత్త పాలసీ విధానాన్ని అముల్లోకి తెచ్చిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రోడ్ టాక్స్ తో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ను కాలుష్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనుంది అని అన్నారు. ఆదాయం కంటే హైదరాబాద్లో నివసించే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, హైదరాబాద్ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య చాలా తీవ్రంగా మారిందని అన్నారు. హైదరాబాద్లో అలాంటి పరిస్థితి రాకుండా తెలంగాణ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు, విధానాలు తీసుకుంటుందో ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను ప్రోత్సహించడానికి అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రాజ్ వుత్, హేమంత్, గజానంద్ శేఖర్, రాము గౌడ్ నెక్స షో రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి

## కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్టీ శ్రేణులు ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని, ఎల్లవేళలా ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం కోలన్ శ్రీనివాస్ రెడ్డి వీరాభిమాని ఫేస్ 2 గిరీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తన అభిమాన నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అయన గిరీష్ కుమార్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), బాలకృష్ణ, ప్రభాకర్,మహేష్ యాదవ్, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు, ప్రపంచ కార్మిక సంగం ఉపాధ్యక్షులు జి. సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా ఆయన నివాసంలో జరిగాయి. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి, జాతీయ కార్యదర్శి భాస్కర్ రెడ్డి ఆయనకు పూల బొకే అందజేసి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ దేశాలలో ట్రేడ్ యూనియన్ సమస్యలకు సంబంధించి జరిగిన అనే సమావేశాలు, సమ్మిట్లు, ఫోరమ్లలో భారతదేశం తరవున సంజీవరెడ్డి ప్రాతినిధ్యం వహించారన్నారు. అదేవిధంగా దేవుడు ఆయనకు ఆరోగ్యం సంతోషకరమైన పరిపూర్ణ జీవితాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగన్న గౌడ్, చంద్రశేఖర్, ఆదిల్ , షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ జిల్లాలో జరుగుతున్న మహా కుంభమేళా లో పాల్గొనేందుకు కుటుంబ సమేతంగా వెళ్లిన కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మహా కుంభమేళ యాత్రకు వెళ్ళుచున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందుబాటు లో ఉండారని బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా తెలిపారు.అందువల్ల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాల ద్వారా సోషల్ మీడియా ద్వారా మీ యొక్క శుభాకాంక్షలు తెలుపగలరని కోరారు.

# కుల గణనలో నమోదు చేసుకునేందుకు మరో అవకాశం

## ఈనెల 16వ తేదినుంచి 28వ తేదివరకు : మలక్‌పేట్ డి.ఎం.సి.జయంత్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కుల గణిలో నేటివరకు పేర్లు నమోదు చేసుకోలేనివారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకోసం జి.హెచ్.ఎం.సి. ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111 నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని బల్దియా మలక్‌పేట్ సర్కిల్ -6 డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ జయంత్ కోరారు. ఈ కాల్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9.00 గటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు పనిచేస్తుందని,ఇప్పటివరకు కుల గణనలో నమోదు చేసుకోలేని కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్‌కు కాల్‌చేసి,వారి మొబైల్ నెంబర్,డ్రస్‌తోపాటు పోస్టల్ పిన్ కోడ్ నెంబర్‌ను తెలియజేయవల్సి ఉంటుందన్నారు. ఈ కాల్ సెంబర్ జి.హెచ్.ఎం.సి. పరిధితోపాటు ఇతర జిల్లాలనుంచి వచ్చిన కాల్స్‌కూడా స్వీకరించి,అట్టి వివరాలను సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఫార్వర్డ్ చేస్తారన్నారు. అయితే కాల్ చేసే వ్యక్తి పూర్తి వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఫోన్ నెంబర్,పూర్తి అడ్రస్,పిన్ కోడ్‌ను తెలుపవల్సి ఉంటుందన్నారు. ఈనెల 16వ తేదినుంచి 28వ తేదివరకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సర్వేను చేపట్టేందుకు తగిన అవకాశం కల్పించిందని,ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుల గణనలో పాల్గొనేవారు సంబంధింత ఏరియా వార్డు కార్యాలయంద్వారా పేరు,వీధి,గ్రామం,మొబైల నెంబర్,ఇంటి నెంబర్,పట్టణాల్లో అయితే సర్కిల్ లేదా వార్డు నెంబర్ వివరించిన పక్షంలో అడ్రస్ ప్రకారం ఏన్యుమరేటర్‌వారి ఇంటికివెళ్ళి కుల గణన చేస్తారన్నారు. మొబైల్ నెంబర్‌తో సెర్చ్‌చేసి సంబంధత వ్యక్తి పాత డేటా బేస్‌లో నమోదు అయ్యారా లేదా వివరాలు ఉన్నాయో అన్నది పరిశీలించి, లేని పక్షంలో సంబంధత వ్యక్తి పేరు,అడ్ర స్ అడుగుతారన్నారు. ముందుగా జిహెచ్ఎంసి నా లేదా నాన్ జిహెచ్ఎంసి నా అన్న వివరాలు అడుగుతారని,జిహెచ్ఎంసి పరిధి కానటువంటి వారైతే మున్సిపాలిటి వార్డు నెంబర్,అడ్రస్,గ్రామం, అయితే మండలం అడుగుతారని,ఆయా వివరాలను తెలియజేసిన పక్షంలో ఏన్యుమరేటర్ ఇంటివద్దకువచ్చి కుల సర్వే చేస్తారని,డి.ఎం.సి. జయంత్ తెలిపారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 2వ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

▶▶ ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ – 2025 క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుంది మంత్రి పొన్నం ప్రభాకర్ ▶▶ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2 వ ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ -2025 హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయింది. ఫిబ్రవరి 17వ తేదీ నుండి 2వ తేదీ వరకు జరుగనున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను రాష్ట్ర రవాణా శాఖా - బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రాహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పోరేషన్ చైర్మన్ శివసేనారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ క్రీడా అభివృద్ధిలో హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లో ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యువ క్రీడాకారులు పాల్గొనడం విశేషం. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సిద్దమయ్యారు. టోర్నమెంట్ నిర్వహణకు తగిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఛాంపియన్ షిప్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను కనబరిచేఅవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడా అభిమానులు టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు పూర్తి కృషి చేస్తున్నారు. ఈ ఛాంపియన్ షిప్ భారత హ్యాండ్ బాల్ క్రీడా అభివృద్ధికి గొప్ప వేదిక అవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పూర్తి మద్దతు అందిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణలో క్రీడా మౌళిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మరిన్ని అంతర్జాతీయ స్థాయి క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే దిశగా ప్రయత్నాలు

జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పవన్‌కుమార్, హైదరాబాద్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఉదయ్‌చందర్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ మహాలక్ష్మి, రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సోలిపురం వెంకట్రామ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రటరీ తిరుమల్‌రెడ్డి, మెదక్ జిల్లా సెక్రటరీ విజయ్‌కుమార్, సంజీవ్‌కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులకు వర్క్ షాప్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్నగర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సెల్, సాంస్కృతిక కమిటీ పిడిలైట్ పరిశ్రమల సహకారంతో కళలు, చేతిపనులపై మూడు రోజుల వరాప్ నిర్వహించింది. మంగళవారం నుంచి నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ట్ ఇన్స్ట్రక్టర్ కొండా కీర్తి విద్యార్థులకు వివిధ కళారూపాలను బోధించారు. వరాప్లో భాగంగా విద్యార్థులు బోహో గ్లాస్ పెయింటింగ్ టై డై, ఫోటో ఫ్రేమ్లు మరియు టీ కోస్టర్లను నేర్చుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు విద్యార్థులను అభినందించారు. నైపుణ్యం ఆధారిత వరాప్ నిర్వహించినందుకు వరాప్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, ఇతర మహిళా అధ్యాపక సభ్యులను అభినందించారు.

## శాసనసభాపతి మేనల్లుడు కాంగ్రెస్ యువ నాయకుడు సందీప్ రాజ్ ఘనంగా జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర టిపిసి సెక్రెటరీ దాడిగ సందీప్ రాజ్ జన్మదినం పురస్కరించుకొని వారాసిగూడాలోని తన నివాసంలో ఉదయం వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, నియోజకవర్గ ఇంచార్జ ఆదం సంతోష్ కుమార్, నాంపల్లి ఇంచార్జ ఫిరోజ్ ఖాన్ మరియు సందీప్ రాజ్ వారి కుటుంబ సభ్యుల గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సభాపతి తదితరులు తెలిపారు. ఈ వేడుకల్లో క్రిస్టెన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ ఆదం భరత్ కుమార్, సమరామ్మోరెడ్డి రాష్ట్ర కె.కె.సి. చైర్మన్ కౌశల్ సమీర్, సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు వందలాది మంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆ. అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందాం

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్‌లో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - మెదక్ -నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోధీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అందుకోసం ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అయిన డా. అంజిరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ మల్లికార్జున్, మోర్తాడ్ మండల అధ్యక్షుడు నరేష్, బిఎన్‌రెడ్డినగర్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ సెక్రటరీ పవన్‌రెడ్డి, నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటస్థలం అభివృద్ధికి శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలంలోని బి.కె.ఎస్ గ్రౌండ్ అభివృద్ధికి మంగళవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్థాపన గావించారు. కాలనీలో ఉన్న గ్రౌండ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి కాలనీ వాసులు, యువతకు ఉపయోగంలోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ప్రసిడెంట్ జగదీష్‌గుప్తా, కాలనీ నాయకులు కుంచ సాయికిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోలన్ శివారెడ్డి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని కులం శివ రెడ్డి నగర్ కాలనీలో రూ:- 8.50 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజ్ పనులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదం చేస్తాయి

### నిమ్మల ధాత్రినాథ్ గౌడ్ సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ






హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 1 2 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు యువ నాయకుడు నిమ్మల ధాత్రినాథ్ గౌడ్ సొంత నిధులు రూ. 4 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ జనప్రియ నగర్ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ధాత్రి నాథ్ గౌడ్ తన సొంత నిధులతో రూ.4 లక్షలు వెచ్చించి 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ధాత్రి నాథ్ గౌడ్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరికి, ఇతర కాలనీలకు ధాత్రినాథ్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు ఎంతో కొంత దాతృాఎత్వం చేయాలని, సమాజ హితం కోసం పాటుపడాలని అన్నారు. కాలనీలలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృాఎషి చేస్తున్నారని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై కాలనీ వాసులకు విస్తృాఎత ప్రచారంతో అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వలన కేసుల పరిష్కారం సులువు అవుతుందని, నేర శోధన , నేర నివారణకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. కనుక అన్ని కాలనీల వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, జనప్రియ నగర్ ఫేస్ 1 ప్రెసిడెంట్ జయసూర్య, మల్లికార్జున్, సుధాకర్, దాసు , ప్రవీణ్, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సలహా కమిటీ ఏర్పాటు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ప్రాథమిక సమావేశం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; తెలంగాణ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (టి జి డి పి ఎస్) సలహా కమిటీని ఏర్పాటు చేశారు. ఈనెల 14న సలహా కమిటీకి సంబంధించిన జీవో విడుదల అయిన నేపథ్యంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కమిటీ సభ్యులతో ప్రాథమిక సమావేశం జరిగింది. రాష్ట్రంలో విపత్తు నివారణకు ప్రణాళికలు, వాతావరణ మార్పుల ప్రభావం విశ్లేషణ, రాష్ట్ర ఆర్థిక, సామాజిక రంగాల్లో అంతరాలు, అభివృాఎద్ధి విశ్లేషణ, పైలెట్ ప్రాజెక్టులు, పరిశోధనలు నిర్వహించడం ఈ సలహా కమిటీ ప్రధాన ఉద్దే శం. ఈ కమిటీ విశ్లేషణలు రాష్ట్రంలో స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలకు మద్దతుగా ఉం టుందని ప్రభుత్వం భావిస్తుంది. సలహా కమిటీకి అధ్యక్షుడిగా డిప్యూటీ సీఎం ప్రణాళిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, సభ్యులుగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాంశు, డాక్టర్ సుఖదేవ్ తొరాట్, నిఖిల్ దేవ్, ప్రవీణ్ చక్రవర్తి, ప్రొఫెసర్ భూక్య, ప్రొఫెసర్ వురుషోత్తం రెడ్డి నియమించబడ్డారు. ఈ సమా వేశంలో కమిటీ సభ్యులతో పాటు ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తనియా, తెలంగాణ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈవో షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.


# చిన్నమొత్తాల పొదుపుతో పెద్ద ప్రయోజనాలు

### ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు



అమీర్ పేట,మేజర్ న్యూస్:చిన్నమొత్తాల పొదుపుతో భవిష్యత్తులో పెద్ద ప్రయోజనాలు కలుగుతాయని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు అన్నారు. పొదుపు చేసేలా ట్రాఫిక్ సిబ్బందిని ప్రోత్సహించేందుకు తపాలా బీమా విభాగం అధికారి శ్రీనివాస రావు సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.అందులో భాగంగా తమకు అనుకూలంగా అనిపించే పాలసీలు తీసుకున్న సిబ్బంది పోస్టల్ ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశామన్నారు.నిండు జీవితానికి రెండు చుక్కలు అనేది పల్స్ పోలియో నినాదమైతే,నిండైన భవిష్యత్తుకు చిన్న మొత్తాల పొదుపు అనేది తపాలా బీమా విభాగం సందేశంగా పేర్కొన్నారు.ముఖ్యంగా ఉద్యోగ విరమణ అనంతరం పింఛన్ సౌకర్యం లేని హోంగార్డులు,సిపిఎస్ ఉద్యగులకు తపాల బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఉద్యోగులు మాత్రమే కాకుండా పట్టభద్రులు కూడా తపాల బీమా సౌకర్యం ఉపయోగించుకోవచ్చని చెప్పారు.మరిన్ని వివరాల కొరకు పోస్టల్ ఇన్సూరెన్స్ అధికారి జూగుంట్ల శ్రీనివాసరావును 99631 72350 నెంబరులో సంప్రదించాలన్నారు.నివాసానికి సమీపంలోని పోస్టాఫీసును సంప్రదించి కూడా తగిన సమాచారం పొందవచ్చని తెలిపారు.

# మాజీ ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిబండి శ్రీనివాస్‌కు సన్మానం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : మాజీ ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిబండి శ్రీనివాస్ కు తెలుగుదేశం పార్టీ నేతలు సన్మానం చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరిబండి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవల కాలం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టీటీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాన్ని నమోదు చేయడంతో..పార్టీ నాయకత్వం నన్ను గుర్తించి సన్మానం చేసింది చాల సంతోషంగా ఉందని తెలిపారు. మా యొక్క సేవలను గుర్తించి సన్మానం చేసినందుకుగాను తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, బక్క నరసింహులు, టీటీడీ సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి, ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షులు తాలికోట హరికృాఎష్ణ కు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు.అలాగే కుత్బుల్లాపూర్ నియోజక వర్గ,తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న, మిత్రులకు హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రంజాన్ మాసం సందర్భంగా సౌకర్యాలు కల్పించండి

### పాతబస్తీ మాదిరిగా రంజాన్ మాసంలో మల్కాజిగిరి ముస్లింలకు నైట్ షాపింగ్ ఏర్పాటు చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు..ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అతి త్వరలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందునా, ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మల్కాజిగిరికి చెందిన మైనారిటీలు, బీఆర్ఎస్ నాయకులతో వెళ్ళి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆధ్వర్యంలో రంజాన్ ఏర్పాట్లపై నిర్వహించినసమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ... మార్చి 2 న ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేసే ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా మసీదుల వద్ద ఏర్పాటు చేయవలసిన సదుపా యాలను వివరించారు. ఉపవాస దీక్షలు చేసే సమయంలో మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అధికారులు కృాఎషి చేయాలని, శానిటేషన్ సిబ్బంది రంజాన్ మాసంలో ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కోరారు. పాత బస్తీ లో ఏర్పాటు చేసిన విధంగా రాత్ర సమయాల్లో షాపింగ్ కు మల్కాజిగిరిలో కూడా సముదాయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,ఇబ్రహ్మీం, మహ్మద్ ఉస్మాన్, అమీనుద్ధీన్, హబీబుద్ధీన్, నవాబ్,బషీర్, అక్బర్ బాషా, సమీర్ ఖాన్,సాధిక్ తో పాటు మల్కాజిగిరి నియోజకవర్గ ముస్లిం పెద్దలు , మసీదుల సదర్లు పాల్గొన్నారు.



## పుస్తకావిష్కరణ :



ప్రతిబింబాలు – పుస్తకావిష్కరణలో పాల్గొన్న ఓలేటి ; వంశీ ;బైసా దేవదాసు ; తెన్నేటి సుధాదేవి ;శైలజా మిత్ర ; రచయిత్ర కస్తూరి అలివేణి ఈ వేడుకలో పాల్గొన్నారు.మన చుట్టూ జరుగుతున్న జీవితాల్నే రచయిత్ర కథలుగా మార్చిందని శైలజా మిత్ర పేర్కొన్నారు.మహిళలను ఉన్నతీకరించిన కథలు ఇవన్నీ అని ఆమె పేర్కొన్నారు. : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## పట్టభద్రులు ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి డా. మహమ్మద్ ముస్తాక్ అలీ కి ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

### పట్టభద్రుల ఎం.ఎల్.సి గా గెలిపిస్తే నిరుద్యోగ సమస్య పై గళం వినిపిస్తాం

### ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్. దిడ్డి. సుధాకర్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్యావంతులైన మేధావులరా రానున్న పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల్లో ఓటు వేసే ముందుగా ఒక్కసారి ఆలోచించుకోవాలని మెదక్, నిజామాబాద్ ,ఆదిలాబాద్ ,కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ మహ్మద్ ముస్తాక్ అలీ కోరారు. వందల కోట్లు డబ్బులు వెదజల్లి గెలిచిన తర్వాత కనీసం మీ ఫోన్ కాల్ కూడ ఎత్తని అభ్యర్థులు కావాలో లేక మీ మధ్యనే ఉండి, మీ కోసం పని చేసే విద్యావంతుడు కావాలో మీరే నిర్ణయించుకోవాలని కోరారు. బషీర్ బాగ్, దేశోద్ధరక్ భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెదక్, నిజామాబాద్ , ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ మహ్మద్ ముస్తాక్ అలీ, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్. దిడ్డి. సుధాకర్, ఆప్ రాష్ట్ర నేతలు విజయ్ ముల్లంగి, నర్సింగ్. యుమున గౌడ్, జావీద్ షరీఫ్, డాక్టర్ లక్ష్యా నాయక్ మాట్లాడారు. ఈ సందర్భంగా మహ్మద్ ముస్తాక్ అలీ మాట్లాడుతూ.. వందల కోట్లకు పడగలెత్తిన కోటీశ్వర్లు రాజకీయ పార్టీల ముసుగులు ధరించి పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేసి అరచేతిలో స్వర్గం చూపుతూ గెలిచే ప్రయత్నం చేస్తున్నారని, విద్యావంతులైన ఓటరులారా మీ ఓటు మీలో ఒక్కరైనా విద్యవంతుడికి వేసి గెలుపించుకోవాలని కోరారు. అనేక ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారిన విద్యావంతుల పక్షనా తన వాణి వినిపించే అవకాశం కల్పించాల్సిందిగా మహ్మద్ ముస్తాక్ అలీ విజ్ఞప్తి చేశారు. తన సేవాభావం చూసి జాతీయ స్థాయి పార్టీ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, ఆ పార్టీ అధినేత అరవింద్ కెజ్రివాల్ కు, రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పోటీ చేస్తున్న మహ్మద్ ముస్తాక్ అలీకి ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతను ఇస్తుందని తెలిపారు. ఏ పదవి లేకపోయినా తన స్వంత నిధులతో నిస్వార్థంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మీలో ఒక్కరైన మహ్మద్ ముస్తాక్ అలీని విద్యావంతులైన మీరంతా ఏకమై గెలుపించాలని కోరారు. మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు పట్టభద్రుల ఓటర్ల గడపగడపకు వెళ్లి సెక్యూలర్ అభ్యర్థి మహ్మద్ ముస్తాక్ అలీ గెలిపించేందుకు కృషి చేస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

# దుర్గం చెరువు పరిరక్షణకు చర్యలు

### పురపాలక శాఖ ఆదేశాలతో వివిధ శాఖల అధికారుల జాయింట్ ఇన్ స్పెక్షన్

### రహేజా మైండ్ స్పేస్ లో భవన నిర్మాణ, గార్డెనింగ్, ల్యాండ్ స్కేపింగ్ అవసరాలకు ఎస్టీపీలో శుద్ధి చేసిన నీరు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): దుర్గం చెరువు పరిరక్షణకు ప్రభుత్వం సిద్ధమైంది. చెరువులో మురుగు నీరు చేరి అది కలుషితం కాకుండా తగిన చర్యలు చేపట్టనుంది. అందులో భాగంగానే పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ ఆదేశాల మేరకు.. చెరువు పరిసరాలను జలమండలిఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, లేక్స్, రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇతర విభాగాల అధికారులు పరిశీలించారు. చెరువులో మురుగు నీరు చేరకుండా తగిన చర్యలు చేపట్టడానికి జాయింట్ ఇన్ స్పెక్షన్ నిర్వహించారు. రహేజా మైండ్ స్పేస్ ప్రాంతాల్లో భవన నిర్మాణ, గార్డెనింగ్, ల్యాండ్ స్కేపింగ్ అవసరాల కోసం ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటినే వాడుకోవాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.

**★తీసుకునే చర్యలివే..** మాదాపూర్, సైలెంట్ వాలీ ప్రాంతాలు, క్యాచ్ మెంట్ ఏరియాలో ఉత్పన్నమవుతున్న మురుగునీటిని.. జలమండలి దుర్గం చెరువులో నిర్మించిన రెండు ఎస్టీపీల (5 7 ఎమ్మెల్డీలు) ద్వారా శుద్ధి చేస్తున్నారు. దుర్గం చెరువు భూగర్భ నీటి మట్టం పెరిగేందుకు, చెరువు హైడ్రాలజీ కాపాడేందుకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని చెరువులోకి వదిలి పెడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి అధికంగా వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా 1000 ఎంఎం డయా పైపులైన్ ను మాదాపూర్ పెట్రోల్ బంక్ నుంచి మాదాపూర్ ఐడి వరకు నిర్మించేందుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయి. టెండర్ ఖరారయ్యాక.. వచ్చే 3 నెలల్లో పైపులైన్ నిర్మాణ పనుల్ని పూర్తి చేయనున్నారు. దీని వల్ల లేక్ పార్కులో జరుగుతున్న సీవరేజ్ ఓవర్ ఫ్లో కూడా తగ్గనుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీరు చెరువులో కలవకుండా వాటర్ డ్రైయిన్ సైతం నిర్మించనున్నారు. జీహెచ్ఎంసీ ఈ నిర్మాణ పనుల్ని చేపట్టి, 3 నెలల్లో పూర్తి చేయనుంది. దుర్గం చెరువు చుట్టు పక్కల నివాసాల నుంచి వచ్చే సిల్ట్ డైవర్షన్ మెయిన్ లో కలకుండా.. సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోవాలని వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు. లేక్ చుట్టుపక్కల ఉన్న డైవర్షన్ మెయిన్ మ్యాన్ హోళ్లను పరిశీలించాలని రహేజా గ్రూప్ సంస్థను ఆదేశించారు. లేక్ లో సీఎస్ఆర్, అభివృాఎద్ధి, సుందరీకరణ పనులు చేపట్టినప్పుడు మ్యాన్ హెళ్ల ఎత్తు తగ్గడం కానీ, ధ్వంసం కావడం కానీ లాంటివి జరిగితే గుర్తించి, వాటికి మరమ్మతులు చేసి జలమండలి అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డుకు సమాంతరంగా చేయాలని ఆదేశించారు. అలాగే ఒకవేళ డైవర్షన్ మెయిన్ చోకేజీ అయితే డీ-సిల్టింగ్ చేయడానికి వీలుగా ప్రతి నాలుగో మ్యాన్ హెళ్ ను రోడ్డుకు సమాంతరంగా నిర్మించి సేఫ్టీ గ్రిల్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు భూగర్భ జలాల స్థాయుల్ని కాపాడేందుకుఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని పార్కులో నిర్వహణ పనులకు, చెట్లు పెంచేందుకు ఉపయోగించాలని సూచించారు. రహేజా మైండ్ స్పేస్ ప్రాంతాల్లో భవన నిర్మాణ, పార్కు, ల్యాండ్ స్కేప్ నిర్వహణకు ఇతర అవసరాలకు తప్పనిసరిగా వంద శాతం రీసైకిల్ వాటర్ నే వినియోగించాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. అందుకోసం వారం లోపల దుర్గం చెరువు ఎస్టీపీ నుంచి ప్రత్యేక పైపు లైన్ ను నిర్మించాలని ఆదేశించారు. దుర్గం చెరువు ఎస్టీపీ నుంచి ట్రీటెడ్ వాటర్ తరలించి వాడుకునేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ ప్రాంతంలోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీ అధీనంలో ఉన్న పార్కులు, ల్యాండ్ స్కేపింగ్ లల్లో రీసైకిల్ నీటినే వాడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్టు సీజీఎం పద్మజ, ఓఎస్డీ సత్యలింగం, జీహెచ్ంఎసీ జడ్సీ ఉపేందర్ రెడ్డి, డీసీ ముకుంద్ రెడ్డి, ఈఈ దుర్గా ప్రసాద్, ఈఈ లేక్స్ నారాయణ, ఎలక్ట్రికల్, ఫిషరీస్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ అధ్యక్షునిగా కొత్త రవి గుప్త



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ అధ్యక్షునిగా కొత్త రవి గుప్త నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం (తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంస్థ ) అని అన్నారు.పేద ఆర్యవైశ్యుల బాధలు నాకు తెలుసు అని, పేద ఆర్యవైశ్యులలో ఎవరైనా మంచిగా చదువుకొని ఉన్నత చదువుల గురించి పైసలు లేక బాధపడే వారికి తన వంతు సహాయం చేస్తానన్నారు. అలానే వైద్యం ,వివాహం మరే ఏ ఇతర సమస్యలు తన దృాఎష్టికి వచ్చిన వాటిని పరిష్కరించే దిశగా కృాఎషి చేస్తానన్నారు. రెండేళ్ల పాటు ఈ అధ్యక్ష పదవిలో కొనసాగుతారని తెలిపారు. ఎన్నికల అధికారి గా మంచి కంటి రమేష్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగభూషణం గుప్తా, గౌరవ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ,ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల అశోక్ కుమార్ గుప్తా, కోశాధికారి ఉప్పల నగేష్ గుప్తా ముఖ్య సలహాదారుల సమక్షంలోఎన్నుకోవడం జరిగినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజు , నాగరాజు, పురుషోత్తం, ప్రవీణ్ , సత్యం, రవీందర్ ,అంజయ్య, కేతవరపు రమణ, చిలువేరు శేఖర్ ,కాసం చంద్రశేఖర్, ఉడుతా శ్రీనివాస్, ఉప్పల విజయ్, ఉప్పల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్టిసిలా రెన్యూవబుల్స్ బ్యాలెన్స్ చేయడానికి, పవర్ ప్లాంట్ పనితీరును మెరుగుపరచడానికి నెక్స్ట్-జనరేషన్ ఇంజిన్ పరిచయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: టెక్నాలజీ గ్రూప్ వర్టిసిలా సోమవారం తన తదుపరి తరం 46టిఎస్ ఇంజిన్‌ను విడుదల చేసింది, ఇది పునరుత్పాదక శక్తిని సమతుల్యం చేయడానికి, అత్యంత సమర్థవంతమైన బేస్‌లోడ్ శక్తిని అందించడానికి, భవిష్యత్తులో స్థిరమైన ఇంధనాలతో అమలు చేయడానికి రూపొందించబడింది. వర్టిసిలా 46టీఎస్ పెద్ద-బోర్ ఇంజిన్ వర్టిసిలా 50 ఇంజిన్ ప్లాట్‌ఫారమ్‌తో సహా నిరూపితమైన, విశ్వసనీయమైన పవర్ ప్లాంట్ ఇంజిన్‌ల యొక్క సుదీర్ఘ లైన్ నుండి ఉద్భవించింది. 2008 నుండి ప్రపంచవ్యాప్తంగా 55 మిలియన్ రన్నింగ్ గంటలను అందించిన డబల్యూ50 ఇంజిన్ ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన పవర్ జనరేటింగ్ ఇంజిన్‌లలో ఒకటి. అడపాదడపా పునరుత్పాదకతలకు మద్దతు ఇవ్వడానికి బ్యాలెన్సింగ్ ఇంజిన్‌లను ఉపయోగించడం అనేది పునరుత్పాదక-మాత్రమే మార్గం కంటే నికర జీరో పవర్ సిస్టమ్ వైపు మరింత ఆచరణీయ మార్గం. బ్యాలెన్సింగ్ పవర్ ఖర్చులు, ఉద్గారాలు మరియు భూ వినియోగాన్ని తగ్గిస్తుంది, ఇది వార్టిసిలే యొక్క ఇటీవలి గ్లోబల్ పవర్ సిస్టమ్ మోడలింగ్ నివేదిక, క్రాస్‌రోడ్స్ టు నెట్ జీరోలో వెల్లడి చేయబడింది, ఇది శక్తి పరివర్తనను అందించడంలో శక్తిని సమతుల్యం చేయడంలో కీలక పాత్రను వివరించింది. వర్టిసిలా ఎనర్జీ ప్రెసిడెంట్ అండర్స్ లిండ్బర్గ్ ఇలా అన్నారు: పునరుత్పాదక శక్తి ద్వారా మాత్రమే శక్తి పరివర్తన సాధించబడదు - తక్కువ ఉత్పత్తి సమయంలో గాలి, సౌరశక్తికి మద్దతు ఇవ్వడానికి మాకు సౌకర్యవంతమైన, అత్యంత సమర్థవంతమైన ఇంజిన్లు అవసరం. ఫ్లెక్సిబుల్ 46టిఎస్ ఇంజిన్ పునరుత్పాదకాలను సమతుల్యం చేయడానికి, బేస్లోడ్ పవర్పై ఖర్చుతో కూడుకున్న పనికి మా ప్రస్తుత సాంకేతికతను విస్తరింపజేస్తుంది.

## ఆశా వర్కర్లను జిల్లా ఆసుపత్రిలోకి ఎందుకు అనుమతించరు...? : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోకి మల్కాజిగిరికి చెందిన ఆశావర్కర్లను ఎందుకు అనుమతించడం లేదని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రశ్నించారు. మంగళవారం మల్కాజిగిరికి చెందిన పలువురు ఆశ వర్కర్లు, కార్పొరేటర్ శ్రవణ్ ను కలిసి తమ సమస్యలను ఆయన కు చెప్పుకున్నారు. తమను జిల్లా ఆసుపత్రి లోకి అనుమతించటం లేదని, మమ్మల్ని లోపలికి రానివ్వొద్దు అంటూ చీదరించు కుంటున్నారని, కాన్పు కోసమో, వాక్సిన్ కోసమో తెచ్చిన రోగులను ఇక్కడి వైద్యులు చూడటం లేదంటూ ఆశ వర్కర్లు, కార్పొరేటర్ కు తమ గోడును వెలిబుచ్చారు. దీనికి వెంట నే స్పందించిన కార్పొరేటర్ శ్రవణ్, ఆశా వర్క ర్లతో కలిసి జిల్లా ఆసుపత్రికి బయలు దేరి వెళ్లారు. అక్కడ ,ఆ సమయంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ సునీత అందుబాటులో లేకపోవడంతో ఆర్ఎం ఓ శివకిరణ్, డాక్టర్ సంగీత్ లతో కార్పొరేటర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆశ వర్కర్లకు స్థిర వేతనం ఉండదని, వారు తీసుకుని వచ్చిన రోగులను బట్టి, వారికీ ప్రభుత్వం వేతనం చెల్లిస్తుందని, కావున వారికీ సహకరించాలని ఆర్ఎంఓ ను కోరారు. వాస్తవానికి జిల్లా ఆసుపత్రి స్థలం మల్కాజిగిరి పిహెచ్ సీకి చెందినదని, వారిని ఇక్కడకు రానివ్వకపోవడం వల్ల జిల్లా ఆసు పత్రికి వచ్చే రోగుల సంఖ్య కూడా తగ్గిపోతా రని కార్పొరేటర్ వివరించారు. ఆశ వర్కర్లకు రోగం వస్తే ప్రాధాన్యతతో వారికి వైద్యం అందించాలని ఆయన కోరారు. నేరేడ్ మెట్ లోని పిహెచ్ సీ ను మల్కాజిగిరి ప్రజల సౌక ర్యార్థం ఇక్కడకు మార్చాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు హేమలత, వసంత, శిరీష, లక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
19 ఫిబ్రవరి 2025

## గోల్నాక నుండి అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌కు అసంపూర్తిగా ఉన్న

# భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):జాతీయ రహదారులు రోడ్డు భావనాల శాఖ ఆధ్వర్యంలో గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు సుమారు రూ. 335 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫ్లైఓవర్ కు అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ ఆర్ అండ్ బి జాతీయ రహదారి శాఖ యస్ఈ, జిహెచ్ఎంసి అడిషనల్ జోనల్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఫ్లైఓవర్ కు సంబంధించి అసంపూర్తి గా ఉన్న భూసేకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఆర్ అండ్ బి యస్.ఈ ధర్మారెడ్డి మాట్లాడుతూ... ఫ్లైఓవర్ కు సంబంధించిన సివిల్ పనులు పూర్తయ్యాయని సర్వీస్ రోడ్డు వేసేందుకు వివిధ ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత పనులను కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు అక్కడక్కడ అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా ముస్లిం కమ్యూనిటీ పెద్దలు ఈ ప్రాంతంలో అభివృాఎద్ధికి జరిగేందుకు సహకరించడం జరుగుతుందని అధికారులకు పూర్తి సహకారం అందిస్తానని కమిషనర్ కు వివరించారు. కొన్ని స్ట్రెచెస్ ల నిర్మాణానికి కోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అట్టి పనులను కొనసాగించాలని కమిషనర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వివిధ స్ట్రేచ్చేస్ లలో అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట జాతీయ రహదారులు ఆర్ అండ్ బి యస్.ఈ ధర్మారెడ్డి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘుప్రసాద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిసి దివాకర్, జోనల్ ఎస్ ఈ రత్నాకర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి దివాకర్, ఈ ఈ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తీర్చడమే జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశం

### శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి




శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : తెలంగాణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఈసీ చేర్చింది. ఈ సందర్భంగా సింబల్ ను రిజర్వ్ చేసింది.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అభివృాఎద్ధి ఎక్కడ.... శేరిలింగంపల్లిలో అభివృాఎద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసిన కూడా అధికారులు పనులను మొదలు పెట్టడం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అభివృాఎద్ధి జరగడం లేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు.ఈ విషయంపై అధికారులను కలిసి పిర్యాదులు చేసిన కూడా చర్యలు చేపట్టడం లేదు.మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోతుంటే కార్పొరేట్ , ప్రైవేట్ విద్యాసంస్థల ధన దాహానికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.అంతేకాకుండా చందానగర్ సర్కిల్ లో 100 శాతం పన్నులు వసూలైన కూడా అభివృాఎద్ధి పనులను అధికారులు చేపట్టడం లేదన్నారు. రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ సమస్యలను పట్టించుకోవడం లేదు.రోడ్లను తవ్వి కాంట్రాక్టర్లు మరమ్మతులు చేయడం లేదు.ఎక్కడ చూసినా రోడ్లు, గుంతలమయం గా కనిపిస్తున్నాయి.అడుగుకో గుంత ఏర్పడడంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు.వర్షాలు పడినప్పుడు రోడ్లపై గుంతలు ఏర్పడడం సహజం.కాగా ఇప్పుడు వర్షాలు లేకున్నా అదే పరిస్థితి ఉంది.

**అక్రమ కట్టడాలు ఎక్కడ ఆగడం లేదు....** ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా.. అక్రమ కట్టడాలు మాత్రం ఎక్కడా ఆగడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారుల తీరు సైతం మారడం లేదు. అధికారుల పనితీరు పై విమర్శలు గుప్పుమంటున్న.. అధికారులు ఎందుకో లైట్ తీసుకుంటున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. ఇల్లీగల్ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపుకుంటున్నారు. అనేవాళ్లు అంటూనే ఉంటారు.. మనం చేసే పని చేసుకుందాం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఉన్న స్థలానికి, కడుతున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. స్థలం తక్కువైనా సెల్లార్లు తవ్వి 7, 8 అంతస్థుల నిర్మాణానికి ఏమాత్రం తగ్గేది లేదంటున్నారు. ఎవరికేం పోయేది లేకున్నా జీహెచ్ఎంసీ మాత్రం భారీగా తన ఆదాయాన్ని కోల్పోతోంది.ప్రజా సమస్యల పైన ప్రజల తరఫున ప్రశ్నించడానికి శేరిలింగంపల్లి జనసేన పార్టీ నమస్తే శేరిలింగంపల్లి అనే నిదానంతో ప్రజల్లోకి వెళ్తున్నామని పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ డా. మాధవరెడ్డి చందానగర్ డివిజన్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు ,హాఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్ ,మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ హరి నాయక్ మరియు పార్టీ నాయకులు విష్ణువర్ధన్ నాయుడు , శివ , పంతం రంగా శ్రీనివాస్,గుంటూరు శ్రీనివాస్ జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.




## ఉమెన్స్ హాస్టల్స్ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వెస్ట్‌జోన్ ఎస్.ఆర్.నగర్ డివిజన్ పరిధిలోగల మహిళా హాస్టల్‌ల యాజమాన్యాలతో మంగళవారం వెస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.ఎం. విజయ్‌కుమార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎస్.ఆర్.నగర్ డివిజన్ ఏ.సి.పి. వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డి.సి.పి. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క హాస్టల్‌వద్ద యాజమాన్యాలు తప్పని సరిగ్గా సి.సి.కెమెరాలను ఏర్పాటుచేసి, ఆ కెమెరా పరిసరాలను కవ ర్‌చేసేవిధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విజిటర్స్ రికార్డులనుకూడ మెయింటనెస్ చేయాలని,వర్కర్లకు సంబంధించిన పూర్తి వివరాలుకూడ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఆర్.నగర్ ఇన్‌స్పెక్టర్ టి. శ్రీనాథ్‌రెడ్డి, డి.ఐ. గోపాల్,డి.ఎస్.ఐ. సురజ్‌లు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో 127 ఉమెన్స్ హాస్టల్స్ యాజమాన్యాలుఉ పాల్గొన్నారు.

## అక్రమంగా కొనసాగుతున్న ఇసుక డంప్‌లపై దాడులు నిర్వహించిన నార్త్-వెస్ట్-సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టాస్క్‌ఫోర్స్ నార్త్,వెస్ట్,సెంట్రల్ జోన్‌టీమ్‌లు సంయుక్తంగా జంట నగరంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక డంప్‌లను నిర్వహిస్తున్న ఇసుక డంప్‌లమీద టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి,1098 టన్నులమేరకు ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగిందని,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్లు ఈ. జంగయ్య,మహ్మద్ ఖలీల్ పాష,కె. సైదులు,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కుల గణన సర్వే విజయవంతం చేసి దేశంలోనే తొలిసారిగా రికార్డు సృష్టించింది

### కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల సర్వే నిర్వహించి, ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం దేశానికి దిశా నిర్దేశంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే ప్రథమంగా మొదలు పెట్టి రికార్డ్ సృాఎష్టిస్తూ విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఈ మేరకు బీసీ కుల గణన సర్వే సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరివురం యాదయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లకు విజ్ఞప్తి

## సిరివురం యాదయ్య స్మారక సమితి అధ్యక్షులు గంజి శ్రీనివాస్ నేత





హైదరాబాద్, మేజర్ న్యూస్: రవాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు సిరివురం యాదయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చెయ్యాలని సిరివురం యాదయ్య స్మారక సమితి (తెలంగాణ రాష్ట్రం) అధ్యక్షులు గంజి శ్రీనివాస్ నేత కోరారు. మలిదశ తెలంగాణ అమరవీరుడు సర్దార్ సిరివురం యాదయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు మరియు అధికారికంగా వర్ధంతి కార్యక్రమం జరువుటకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు. సిరివురం యాదయ్య స్మారక సమితి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో మీ దృాఎష్టికి తీసుకువచ్చే విషయం ఏమనగా! 2010 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో 2010 సం. ఫిబ్రవరి నెలలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఛలో అసెంబ్లీకి పిలువునివ్వగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పుడే ఓయూ, ఎన్సిసి గేటు దగ్గర పోలీసులకు విద్యార్థులకు తోపులాట జరుగుతున్న క్రమంలో సిరివురం యాదయ్య ఎలాగైనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తనవెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్తో ఒంటి మీద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకొని జై తెలంగాణ అంటూ పరుగులు తీశాడు. అక్కడ వున్న పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా తెలంగాణ ఏర్పాటు కావాలని నేను ఆత్మార్పణ చేస్తున్న అని తెలిపారు. ఫిబ్రవరి 20వ తేదీన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన వంతుగా ఊపిరి అందించి రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించి అమరుడయ్యాడు. కావున సిరివురం యాదయ్యగారి కాంస్య విగ్రహాన్ని ఓయూ ఎన్సిసి గేటు వద్ద ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది. గత ప్రభుత్వం విద్యార్థి అమరవీరుల ఆత్మబలి దానాల మీద ఏర్పడ్డ మొదటి తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలు వృాఎధా చేసిందే కాకుండా విద్యార్థి అమరవీరులను వారి కుటుంబాలను అవమానపర్చిన గత ముఖ్యమంత్రి కెసిఆర్ క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. యాదయ్య చేసిన త్యాగం కారణంగా మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యిందన్నారు. కావున ఆయన యాదిలో విగ్రహం ఏర్పాటుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరివురం యాదయ్య స్మారక సమితి సభ్యులు గుజ్జ శ్రీకాంత్ నేత, సంగిశెట్టి నరేందర్ నేత, తిరుమల రఘురామ్ నేత, బొమ్మ శివ నేత, చింతకింది అనురాధ నేత, స్వప్నసోని నేత తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన మహబూబ్‌నగర్ డివిజనల్ ఆర్డీవో ఈ. నవీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను మహబూబ్‌నగర్ డివిజ నల్ ఆర్డీవో ఈ. నవీన్ సోమవారం మధ్యాహ్నం లాంఛనంగా తన కార్యాల యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీవో ఈ. నవీన్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేక ంగా ప్రచురించి,వారి ఆదరణను చూరగొనడం ఎంతో అభినంద నీయమన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ తెలంగాణ క్యారమ్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః52వ సీనియర్ ఇంటర్ – డిస్ట్రిక్ట్ తెలంగాణ క్యారమ్ టోర్నమెంట్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ పి. మల్లారెడ్డి, ఆర్ఆర్‌డిసిఎ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, ఆర్ఆర్‌డిసిఎ జనరల్ సెక్రటరీ సాయికృష్ణ, సిఎటి అధ్యక్షులు సంతోష్‌కుమార్, సెక్రటరీ మదన్‌రాజ్, సంస్థాపక కార్యదర్శి శోభన్‌రాజ్, ప్రగ్మా ఆసుపత్రి సంతోష్‌కుమార్‌లు ముగింపు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతలకు ముఖ్య అతిథి గోరెటి వెంకన్న బహుమతులు అందజేసి టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. పురుషుల సింగిల్స్ విజేత కె. శ్రీనివాస్, రన్నర్‌గా ఆదిత్య, మూడవ స్తానం గోపికృష్ణ, మహిళల సింగిల్స్ విజేత అపూర్వ, రన్నర్‌గా నాగజ్యోతి, మూడవ స్థానంలో నవిత లు రాణించారని నిర్వాహకులు తెలిపారు. పురుషుల డబుల్స్‌లో ఆదిత్య, ఎల్. సూర్యప్రకాష్‌లు, రన్నర్లుగా హకీమ్, షారూఖ్ ఖాన్, వేటరన్ సింగిల్స్ విజేతగా మోహన్ మురళి, రన్నర్‌గా రామస్వామి నారాయణన్, మూడవ స్థానం వైఎస్సార్ సుబ్రహ్మణ్యం లు రాణించారని ఆర్.ఆర్.డి.సి.ఎ అధ్యక్షుడు, క్యాట్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ ప్రవీణ్‌కుమార్ తెలియజేశారు.

# అందరం కలిసి మంచి విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసుకుందాం-రాష్ట్ర విద్యా కమీషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత ప్రభుత్వం ఆలసత్వంవల్ల విద్యా వ్యవస్త కుంటుపడిందని,ప్రభుత్వం విద్యా వ్యవస్తను మెరుగుపరిచేందుకే విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేసిందని తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యా విధానంపై ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల,జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పేరెంట్స్,ఎన్జీవోలు,ఎం.ఈ.ఓ.లతోకల్సి పబ్లిక్ హియరింగ్ నిర్వహించి, విద్యా విధానంపై వారి సూచనలు,అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అభివృద్ధిలో ప్రపంచంలో మన దేశం 136వ స్థానంలో ఉందని,విద్యాభివృద్ధి చేస్తేనేతప్ప ముందుకు వెళ్ళలేమని ఆయన చెప్పారు. రాష్ట్ర విద్యా కమీషన్ ఏర్పడిన తర్వాత తాను సుమారు 260 విద్యా సంస్థలను పర్యటించి, ।ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు,గురుకులాలకువెళ్ళి,అందరి సలహాలు,అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆలసత్వంవల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిందని,విద్యా వ్యవస్థను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు తెలుగు,ఇంగ్లీషు భాషల్లో రాయడం,మాట్లాడడం రావాలని, మ్యాథ్స్,సైన్స్,సోషల్ పై అవగాహన కలిగి ఉండాలని,అందుకోసం ఉపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు,విద్యార్థుల తల్లిదండ్రులు అందరితోకల్సి పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఏడ్యుకేషన్ ఫౌండేషన్ లిటరసీ,విద్యా ప్రమాణాలు పెరగాలని, ప్రాథమిక నైపుణ్యాలు,చదువడం రాయడం మెరుగుపడాలన్నారు. జిల్లాలో అమ్మ ఆదరశ పాఠశాలలో భాగంగా కోట్లాడి రూపాయలు వెచ్చించి పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు క్పించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సలహాలు,సూచనలు ఇచ్చి,విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కమీషన్ సభ్యులు ప్రొ. పి.ఎల్. విశ్వేశ్వర్‌రావు,డా. సి. వెంకటేష్,కె.జ్యోత్స్న,శివారెడ్డి,అదనపు కలెక్టర్ డా. ముకుందరెడ్డి, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,డి.ఐ.ఓ.ఒడ్డెన్న,డిప్యూటీ ఈ.వో.లు,డిప్యూటీ ఐ.ఓస్.లు,జూనియర్ లెక్చరర్లు,ఉపాధ్యాయులు,ఎన్జీవోలు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కల్సిన టివిఆర్ఓఎస్ జేఏసి చైర్మన్ గోల్కొండ సతీష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రద్దయినా వి.ఆర్.ఓ.లను ఏలాంటి షరతులు లేకుండా యధావిధిగా గ్రామ రెవెన్యూ వ్యవస్థలోకిక తీసుకురావాలని ట్రేసా అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి,టివిఆర్ఓస్ జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మినిస్టర్స్ క్వార్టర్స్‌లోగల రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగాకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆనాలోచిత విధానంవల్ల అశాస్త్రియంగా గ్రామ రెవెనూయ వ్యవస్థను రద్దుచేసేవిధంగా కుట్రపూరితమైన విధానాలతో గత టి.ఆర్.ఎస్.ప్రభుత్వం ముందుకెళ్లిఃదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే,గ్రామ రెవెన్యూ వ్యవస్థను మరల తీసుకువస్తామని,ఆ వ్యవస్థలో రద్దయిన వి.ఆర్.ఓ.లను నియమిస్తామని ఆనేకసార్లు వాగ్దానాలు చేసిందని,ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోడానికోసం నూతన గ్రామ రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడానికి తగిన నిర్ణయం తీసుకోవడం ఎంతో ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డినికల్సిన వారిలో జాక్ అదనపు సెక్రెటరి జనరల్ పల్లెపాటి మురళి, వైస్ చైర్మన్ చింతల మురళి,ప్రతిభ, శ్రీహరి నాయక్ ,శేఖర్ లు ఉన్నారు.



ఆనందభైరవి : ఆనందభైరవి 13 వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.వ్యవస్థాపకులు శారదాసాయి ఈ వేడుకను నిర్వహించారు.తెలుగు హిందీపాటల విభావరి జరిగింది.సినీనేపథ్యగా యకుడు శ్రీకృష్ణ,రాము పాటలను ఆలపించారు.జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు సినీగేయరచయిత,బొడ్డుఅశోక్,ఆకెళ్ళ రాఘవేంద్ర,రా గమయి కోపల్లె,భీంరెడ్డి,చంద్రశేఖర్‌గొర్తి,శ్రీనివాస రామానుజాచార్యులు, ఖాజ,డా.మురళి,రేణుక ఈ వేడుకలో పాల్గొన్నారు.పాటలను పాడారు.బి.శ్రీనివాససాయి,శారదాసాయి ఈ కార్యక్రమాన్నిసమన్వయం చేసారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# వాటర్‌వర్క్స్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డి. ఆశోక్ ఆకస్మిక మృతి

### ఆశోక్ కుటుంబానికి సంతాపం ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్–జలమండలి–వాటర్‌వర్క్స్ యూనియన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవాటర్‌వర్క్స్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డి. ఆశోక్ సోమవారం ఉదయం యూసుఫ్‌గూడలోని తన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. ఆశోక్ మరణ వార్తను విన్న వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు, ప్రతినిధులు, ఉద్యోగులు ఆశోక్ నివాసానికి తరలివచ్చి, తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎస్.ఆర్.నగర్‌లోని జల మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు యూనియన్ నేతలు,ఉద్యోగులు తదితరులు భారీగా తరలివచ్చి ఆశోక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంతాప సభలో వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రాజిరెడ్డి,జాంగిర్,శేఖర్,నర్సింహారెడ్డి,మొగులయ్య,లక్ష్మణ్,గౌస్ పాష,జలమండలి వాటర్‌వర్క్స్ అసోసియేషన్ తరపున సి. సతీష్,రాఘవేంద్రరాజు, దేవేందర్,శ్రవణ్‌కుమార్, మహేష్,ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ తరపున ప్రధాన కార్యదర్శి బాణపురం నర్సింగ్‌రావు,వైస్ చైర్మన్ శంకర్ ప్రకాష్,విశ్వనాథ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బి. ఆశోక్, ఉపాధ్యక్షులు మొగులయ్య,యూనియన్ సభ్యులు పాల్గొని ఆశోక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాణపురం నర్సింగ్‌రావు మాట్లాడుతూ డి. ఆశోక్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్‌కు ఎంతో అండదండగా ఉంటూ యూనియన్‌కు ఏనలేని సేవలు అందించారని,ఆయన లేని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ ఉద్యోగులకు తీరనిలోటుకు గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. తమ యూనియన్ ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని, ఆయన కుటుంబానికి తమ యూనియన్ పూర్తిగా అండగా నిలుస్తుందని,ఆశోక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# తెలంగాణకు మణి హారం కేసీఆర్

### కార్పొరేటర్ దూసారి లావణ్య శ్రీనివాస్.



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ గాంధీ, ఉద్యమ పితామహులు మాజీ ముఖ్యమంత్రి, కేసీఆర్ చరిత్ర లో చోటు సంపాధించుకున్నారని, అసలు సాధ్యమే కాదనుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్టం, సాధించిన పోరాట యోధులు కెసిఆర్ అని గోల్నాక కార్పొరేటర్, దూసరి లావణ్య శ్రీనివాస్ కొనియాడారు. లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ క్యాంపు కార్యాలయంలో, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ వీరులు, కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, డివిజన్ సంబంధించిన ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరువుకున్నారు జై కేసీఆర్ నినాదాలతో గోల్నాక డివిజన్ పరిసర ప్రాంతాలు జయహో కేసీఆర్ జై కేసీఆర్, జై కేసీఆర్ జై జై కేసీఆర్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, పది సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఎన్నో ఘనతలు సాధించి, ప్రజలు అభ్యున్నతికి పాటుపడ్డ కెసిఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారాన్నారు.ఆయన ప్రజా జీవితంలో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని లావణ్య శ్రీనివాస్ అన్నారు. గోల్నాక ప్రజలకు సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, నియోజకవర్గంలో నెంబర్ వన్ డివిజన్ లక్ష్యంగా ముందుకు వెళ్తానని లావణ్య శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# ఎక్స్–రే డిఫ్రాక్షన్‌పై గీతంలో కార్యశాల

**మార్చి 26–28 తేదీలలో నిర్వహణ పేర్ల నమోదుకు తుది గడువు మార్చి 24**

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో పదార్థాల నిర్మాణ విశ్లేషణ కోసం ఎక్స్–రే డిఫ్రాక్షన్‌పై మూడు రోజుల జాతీయ కార్యశాలను మార్చి 26 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. పదార్థాల నిర్మాణ విశ్లేషణలో ఒక మూలస్తంభమైన ఎక్స్–రే డిఫ్రాక్షన్ పద్ధతులలో లోతైన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను ఇందులో పాల్గొనేవారికి అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వర్క్ షాపులో నిపుణుల నేతృత్వంలో ఉపన్యాస కార్యక్రమాలు ఉంటాయి. ఇవి ఎక్స్–రే డిఫ్రాక్షన్ యొక్క ప్రాథమిక భౌతిక శాస్త్రం,నిర్మాణ విశ్లేషణలో ఉపయోగించే వివిధ డిఫ్రాక్టోమీటర్ జ్యామితిని పరిశీలిస్తాయి. ఈ అంతర్దృష్టి చర్చలు ఆచరణాత్మక శిక్షణా సెషన్ లతో కూడి ఉంటాయి. ఇందులో పాల్గొనేవారు ఆరిజిన్, ఎక్స్‌ఆర్డీ విశ్లేషణ ప్యాకేజీలతో సహా పరిశ్రమ–ప్రామాణిక సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి అధునాతన విశ్లేషణ పద్ధతులు, స్ట్రక్చరల్ రిఫైన్ మెంట్ సాధనాలు, డేటా ఇంటర్ ప్రెటేషన్ పద్ధతులను అన్వేషిస్తారు. ఈ కార్యశాల లో పాల్గొనేవారు ముఖాముఖి చర్చల ద్వారా ప్రయోజనం పొందడమే గాక, భావనలను స్పష్టం చేయడానికి, సవాళ్లను పరిష్కరించడానికి, వారి విశ్లేషణాత్మక నైపుణ్యాలను మెరుగుపరచు కోవడానికి ఉపకరిస్తుంది. ఐఐటీ హైదరాబాద్ లోని మెటీరియల్స్ సైన్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్ (ఎంఎస్ఎంఈ) విభాగానికి చెందిన నిపుణుడు ప్రొఫెసర్ రంజిత్ రామదురల్ ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా, శిక్షకుడిగా వ్యవహరిస్తారు. మెటీరియల్స్ సైన్స్, భౌతిక, రసాయన శాస్త్రాలు, సంబంధిత విభాగాలలోని అధ్యాపకులు, పీహెచ్ డీ పరిశోధనా స్కాలర్లకు ఈ కార్యశాల సమగ్ర అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. ఇందులో పాల్గొన్న వారు ఎక్స్‌ఆర్డీ డేటా సముపార్జన, వివరణలో ప్రాథమిక జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను పొందవచ్చు.ఆసక్తి ఉన్నవారు మార్చి 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం 986 078 2128ను సంప్రదించగలరు.

## సినీహీరో స్వర్గీయ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి




కూకట్ పల్లి మేజర్ న్యూస్: కేపిహెచ్బి బాలయ్య యువసేన ఆధ్వర్యంలో జే ఎన్ టి యు సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన సతీమణి నందమూరి అలేఖ్య విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆటో కార్మికులకు, జేఎన్టియు సెక్యూరిటీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్దార్ పటేల్ నగర్ గ్రేస్ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్ మూర్తి, కోటి ఆతోట, చెరుకూరి రవి, మదన్మోహన్, కోగంటి ప్రసాద్, రాజేష్ సౌడోజు, కాకర్ల గోపికృష్ణ, చావా వినయ్, బత్తుల మణిదీప్, సాయి కుమార్, కర్నాటి కొండలరావు, విక్రమ్ సింహ, అఖిల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమంలో..పవిత్ర స్నానం...



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ తన సతీమణి పోతుల ఉమామహేశ్వరీ యాదవ్ తో కలిసి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## నూతన సిఐ రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన వంశీ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా సిఐ రాజేష్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సిఐ రాజేష్ ను కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సహకరించాలని, నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సతీష్ రెడ్డిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి నేతలు మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్.వేణుగోపాల్, బి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్జితివీవ్స్‌లో పట్టు చీర కలెక్షన్స్‌ను ఆవిష్కరించిన ప్రియాంక అరుల్ మోహన్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ రోడ్ నెం 45 లో గల జిటీ వీవ్స్ తమ గ్రాండ్ పట్టు చీర కలెక్షన్ ని హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ తో పాటు గ్జితి మేనేజింగ్ డైరెక్టర్లు సౌజన్య, బాబీ తిక్క మరియు టి. శ్రీనివాస్ కలిసి ఆవిష్కరించారు. ప్రతి కారణానికి చీర, ప్రతి సీజన్ కి చీర. ★ అందించడానికి గ్జితి వీవ్స్ నిబద్ధతను నొక్కి చెబుతుంది. చీరలు భారతీయ సంస్కృతిలో అంతర్భాగంగా ఉన్నాయి. సంప్రదాయం, గాంభీర్యాన్ని సూచిస్తాయి. ఈ కలెక్షన్స్ చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. చీర లపై వీరి కున్న ఫాషన్ వెల కట్ట లేనిది. గ్జితివీవ్స్ లో ఉన్నంత సేవు చీరల ప్రపంచం లో ఉన్నట్లుంది. ఆర్ట్, డిజైన్స్ చాలా బాగున్నాయి.**నన్ను ఆహ్వానించి నందుకు చాలా థాంక్స్.** ఉత్తమ చీర బ్రాండ్ లు సుసంపన్నమైన వారసత్వం, సంక్లిష్టమైన డిజైన్ లు, చీర ప్రియుల విభిన్న అభిరుచులకు అనుగుణంగా అగ్రశ్రేణి చీరలను అందిస్తాయి. గ్జితి వీవ్స్ అనేది డిజైనర్ చీరలకు ఉత్తమమైన ఎంపిక. మీ ఈవెంట్ ని గ్జితివీవ్స్ స్పెషల్ గా మార్చుతుందని ప్రియాంక అరుల్ మోహన్ తెలిపారు. గ్జితి వీవ్స్ 2 సంవత్సరాల క్రితం స్థాపించబడింది. ఈ బ్రాండ్ నేటికీ పోషణలో ఉంది. ఇది భారతీయ నేత జానపద కథలు, వారి దేశీయ హస్తకళ, సంస్కృతి, సాంప్రదాయ డిజైన్ల నుండి ప్రేరణ పొందింది. మేము దాని సంక్లిష్టమైన డిజైన్ల కోసం బలమైన ఖ్యాతిని సంపాదించాము. మీరు వివాహానికి హాజరైనా లేదా అధికారిక కార్యక్రమానికి హాజరైనా, గ్జితి వీవ్స్ మీ సొగసును మెరుగుపర్చడానికి సరైన వస్త్రాన్ని అందజేస్తుంది, మేము భారతదేశంలోని ప్రతి ప్రాంతం నుండి చీరలను సేకరిస్తాము అని ★సౌజన్య★ అన్నారు.

గ్జితి వీవ్స్ ప్రత్యేకతలు: బ్రాండ్ల నాణ్యత పట్ల నిబద్ధత ప్రతి చీరను అత్యంత శ్రద్ధతో మరియు ఖచ్చితత్వంతో రూపొందించబడిందని నిర్ధారిస్తుంది, ఇది భారతీయ చీరల గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. గ్జితి వీవ్స్, చీర నేయడం యొక్క కళను పునర్నిర్వచించడంలో ప్రసిద్ధి చెందింది. ఈ సున్నితమైన ఫ్యూజన్ చీర బ్రాండ్ సమకాలీన ట్విస్ట్ తో నేత సంప్రదాయాలకు టార్చ్ బేరర్ గా ఉంది. గ్జితి లోని సేకరణలు ఖచ్చితత్వంతో మరియు అభిరుచితో రూపొందించబడ్డాయి, భారతీయ మహిళలకు కాలాతీత గాంభీర్యం మరియు ఆధునిక ఆకర్షణ యొక్క సంపూర్ణ సమ్మేళనాన్ని ప్రదర్శిస్తాయి. మా దర్శకురాలు, సౌజన్య ప్రతి చీరను క్యూరింగ్ చేయడంలో అపారమైన కృషి చేస్తుంది మరియు నాణ్యతలో రాజీ పడకుండా వాటిని అందజేస్తుంది.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- ఆర్థిక సంక్షోభం ఉన్న మెస్ చార్జీలు పెంచాం
- పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్







హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ద్వారా కిచెన్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కిచ్చనా తరగతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పున్నం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గురుకులం ల్లో నిర్వహించే ఇలాంటి శిక్షణ తరగతులు మనలోనీ అధైర్యా న్ని తొలగించేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. 1987లో డిగ్రీ కాలేజీలో జరిగిన ఎన్నికల్లో గెలిచే ముందు సభలో మాట్లాడాలంటే దానం ఎంతో ఇబ్బందిగా ఫీల్ అయ్యే వాడినని ఆయన గుర్తుకు చేసుకున్నారు. అలాంటి పరిస్థితులు ఉద్యమాలు, రాజకీయాల్లో 37 ఏళ్లు కష్టపడితే ఇప్పుడు శాసనసభలో గట్టిగా మాట్లాడే అవకాశం వచ్చిందని అన్నారు. లక్ష్యం సాధించాలంటే దాని వెనుక ఎంతో కృాఎషి చేయాలని చెప్పారు. ప్రపంచ స్థాయిలో మంచి పేరు సాధించాలనీ, మంచి డాక్టర్, ఇంజనీర్ లాంటిది మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. మన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో సమూల మార్పులను చేస్తుందని చెప్పారు. రాబోయే పదవ తరగతి పరీక్షలు అందరూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యాశాఖ అధికారులకు పాఠశాల ప్రిన్సిపల్లతో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశామన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆర్థిక సంక్షోభం ఉన్నా చార్జీలు పెంచామని, అవి సమయానికి పడేలా చూస్తున్నామన్నారు. గురుకులాల ప్రైవేటు భవనాలకు సంబంధించిన హత్యలు చెల్లించామని గుర్తు చేశారు. అనంతరం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ సభ్యులు మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు గిడుగు రుద్రరాజు, జ్యోతిరావు పూలే గురుకుల సెక్రటరీ సైదులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలోని శ్రీరాముడి ఆలయాన్ని సందర్శించిన ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణిణి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః అయోధ్య లోని శ్రీరాముడి ఆలయాన్ని ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి సందర్శించి, ఆలయంలో శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కోతులకు తగిన ఆహారాన్ని అందజేశారు. అనంతరం సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ అయోధ్యలోని శ్రీరాముడి ఆలయం నభూతో నభవిష్యత్తు అని,శ్రీరాముడి ఆలయాన్ని దర్శించుకోవడంవల్ల,తన జన్మ పూర్తిగా ధన్యమైందన్నారు. అయోధ్యలోని శ్రీరాముడి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత తన చిరకాల కోరిక నేరవెరిందని ఆయన చెప్పారు. అయోధ్యనుంచి ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో మహా కుంభా మేళాలో పుణ్య స్నానాలు చేసేందుకు బయలు దేరడం జరిగిందన్నారు.

## ప్రముఖ సినీతార హెబ్బా పటేల్ నగరంలో తళుక్కు మంది




సోమాజిగూడ / మేజర్ న్యూస్ : కోకాపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్జద్ హబీబ్ హెయిర్ బ్యూటీ ప్రీమియం సలోన్ ఆమె ప్రారంభించింది. 'ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండటమే నా గ్లామర్ రహస్యం' అని హెబ్బా పటేల్ తెలిపింది. అమ్జద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రతో, మా సలోన్స్ విజయవాడ, మియాపూర్, కూకట్ పల్లి మరియు నల్లగండ్ల ఇప్పుడు హైదరాబాద్లోని కోకాపేట్ లో 7వ అమ్జద్ హబీబ్ హెయిర్ బ్యూటీ ప్రీమియం సలోన్ ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. మహేష్ బిజినెస్ హెడ్ ఆపరేషన్స్ మరియు సలోన్ నిర్వాహకులు మమత మాట్లాడుతూ అమ్జద్ హబీబ్ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ 16 సంవత్సరాల పాటు డా. ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్, చాలా మంది బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ ఆయన. అమ్జద్ హబీబ్ సలోన్ బ్రాండ్ ను మన తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సలోన్స్ ప్రీమియం క్వాలిటీ ఉత్పత్తులు ఉపయోగించి హెయిర్ కేర్ సేవలను అందిస్తాయన్నారు. ఎవరు కి అయిన అమ్జద్ హబీబ్ సలోన్ కావలి అనుకున్నవారు ఫ్రాంచైజ్ వివరాల కోసం ఈ నెంబర్లలో 970 499 7786, సంప్రదించాలని కోరారు.

# వెనకబడిన కులాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

- అన్ని కులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తా
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, సూరవరం ప్రతాపరెడ్డి హాల్లో సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సమావేశానికి మాల దాసరి రాష్ట్ర అధ్యక్షులు రెండ్ల సోమయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మంద కృాఎష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు సమన్వయం జరగాలని ఎమ్మార్పీఎస్ మొదటి నుండి పోరాటం చేయడం జరుగుతుందని చెప్పారు. మాల దాసరి కులం చేస్తున్న పోరాటానికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు సంఘీభావంగా ఉంటుందని తెలిపారు. అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చెందిన మాల సామాజిక వర్గం తోటి మాల దాసరి కులం విద్యా ఉద్యోగ రంగంలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గుర్తు చేశారు. 30 సంవత్సరాల నుంచి జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాల దాసరి కులం ఎందుకు ఉద్యమంలో పాల్గొనలేదని కృాఎష్ణ మాదిగ గుర్తు చేశారు. మాదిగల కోసమే జరుగుతున్నా అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలని మొదటినుండి ప్రయత్నాలు చేస్తున్న విషయాన్ని వెల్లడించారు. ఏ కులానికి అన్యాయం జరిగినా వారు చేస్తున్న పోరాటానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. మరొకసారి ప్రభుత్వం పునరాలోచించి మాల దాసరి కులానికి న్యాయం చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సుధా రెడ్డి ఫౌండేషన్ ద్వారా భారీ మానవ పావుర నిర్మాణం శాంతి కోసం కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పింది



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సామూహిక ప్రయోజనం యొక్క అద్భుతమైన ప్రదర్శన ఈ రోజు హైదరాబాద్లో 2,111 మందికి పైగా వ్యక్తులు పావురం యొక్క ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రతిరూపమైన శాంతి చిహ్నాన్ని ఆర్కెస్ట్రేట్ చేయడానికి సమావేశమయ్యారు. సుధా రెడ్డి ఫౌండేషన్ యొక్క దార్శనికతకు నిదర్శనమైన ఈ అసాధారణ విజయం అధికారికంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్గా గుర్తింపు పొందింది. లార్డ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఉదయం 7:00 నుండి 10:00 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, తెల్లని దుస్తులు ధరించి, ఉత్కంఠభరితమైన వైమానిక పట్టికలో కలిసిపోయారు.

సుధా రెడ్డి ఫౌండేషన్చే నిర్వహించబడిన ఈ అపూర్వమైన పని, ఖచ్చితమైన లాజిస్టికల్ ప్లానింగ్ మరియు అతుకులు లేని సహకారాన్ని ప్రదర్శించడమే కాకుండా మన సమకాలీన ప్రపంచంలో ఐక్యతకు మరియు శాంతి కోసం ఒక తీవ్రమైన పిలుపుగా కూడా పనిచేసింది. సామరస్యం మరియు సద్భావనకు విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిన పావురం, కమ్యూనిటీల మధ్య శాంతి మరియు పరస్పర అవగాహనను పెంపొందించే ఆవశ్యకతపై ప్రపంచ ప్రసంగాన్ని ఉత్ప్రేరకపరిచే ఈ ప్రయత్నానికి కేంద్రంగా వ్యూహాత్మకంగా ఎంపిక చేయబడింది.ఫౌండేషన్ వెనుక చోదక శక్తి అయిన పరోపకారి సుధా రెడ్డి ఈ చారిత్రక విజయం పట్ల ప్రగాఢమైన గర్వాన్ని వ్యక్తం చేశారు. అటువంటి లోతైన ప్రతిధ్వని ప్రయోజనం కోసం వేలాది మంది ఉమ్మడి కారణంతో ఏకం కావడం అపారమైన సంతృాఎప్తికి మూలం అని ఆమె ధృాఎవీకరించింది. ఈ రికార్డు కేవలం గణాంక ప్రాముఖ్యతను మించిపోయింది; ఇది శాంతి కోసం శాశ్వతమైన మానవ ఆకాంక్షకు ఆశాకిరణం మరియు శక్తివంతమైన సాక్ష్యంగా నిలుస్తుంది.

ఈ ప్రతిష్టాత్మకమైన దృాఎక్పధాన్ని స్పష్టమైన వాస్తవికతగా మార్చడంలో అచంచలమైన అంకితభావం మరియు సామూహిక స్ఫూర్తి కీలకపాత్ర పోషించిన ఉత్సాహభరితమైన పాల్గొనేవారి యొక్క అనివార్య సహకారాన్ని ఫౌండేషన్ కృా ఎతజ్ఞతతో గుర్తించింది. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన ప్రపంచవ్యాప్తంగా వ్యక్తులకు మరియు సంస్థలకు ప్రేరణగా పనిచేస్తుంది, శాంతి సూత్రాలను స్వీకరించడానికి మరియు వారి సంబంధిత కమ్యూనిటీలలో సంఘీభావ స్ఫూర్తిని పెంపొందించడానికి వారిని ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమం శాంతి మరియు సామరస్య సందేశాన్ని సుదూర ప్రాంతాలకు ప్రచారం చేస్తూ ఇలాంటి కార్యక్రమాల ప్రపంచ ఉద్యమానికి ఊతమిస్తుందని ఫౌండేషన్ భావిస్తోంది.

## నకిలీ ఐ.టి.జాబ్ రాకెట్ గుట్టును రట్టుచేసి ఓ నిందితుడిని అరెస్టు చేసిన టాస్క్ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఐ.టి.లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను నిండా మోసగించిన ఓ నిందితుడిని టాస్క్ఫోర్స్ పోలీసులు పట్టుకుని, అతనివద్దనుంచి లక్ష నగదు,నకిలీ అపాయింట్మెంట్ లేటర్లు,ఫేక్ ఐ.డి.కార్డులు, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చింతల్లోని వేంకటేశ్వర్నగర్కు చెందిన కాలువ భార్గవ్ (34) మాదాపూర్లో నియోజెన్ సాఫ్ట్ టెక్ సోలుషన్ కార్యాలయాన్ని ప్రారంభించాడు. ఇతను ఎం.టెక్ పూర్తిచేసి, పలు ఐ.టి. కంపెనీల్లో హెచ్.ఆర్. మేనేజర్గా పనిచేస్తూ ఉద్యోగాలు చేశాడు. హెచ్.ఆర్.గా వ్యవహారించినపుడు నిరుద్యోగులను నిండా మోసగించడమేగాక, వారివద్దనుంచి ఈజీగా డబ్బులు దండుకోవచ్చనే ఉద్దేశ్యంతో మాదాపూర్లో ఓ కార్యాలయాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగుల నుంచి లక్షనుంచి రెండు లక్షలమేరకు డబ్బులు దండుకుని,అనంతరం కార్యాలయాన్ని మూసివేయడమేగాక, ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయడంతో, ఇతని చేతిలో మోసపోయిన పలువురు నిరుద్యోగ బాధితులు లాలాగూడ,జీడిమెట్ల,మాదాపూర్,కల్వకుర్తి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాధితులను ఫిర్యాదును స్వీకరించి, తమ పోలీసులు విచారణను వేగవంతంచేసి,నిందితుడికోసం గాలిస్తుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు అతన్ని అరెస్టుచేసి,లక్ష నగదు,నకిలీ అపాయిమెంట్ లేటర్లు,నకిలీ ఐ.డి. కార్డులు ,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం లాలాగూడ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సెంట్రల్ జోన్ ఇన్స్పెక్టర్,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.